# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, 25 ఆగష్టు, 2024

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## హైడ్రా పేరుతో హైడ్రామా.. కూల్చివేతలపై కిషన్ రెడ్డి మండిపాటు



**న్యూఢిల్లీ:** హైడ్రా కూల్చివేతలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో ప్రభుత్వం హైడ్రామా నడిపిస్తోందని మండ ిపడ్డారు. గతంలో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వమే ఇప్పుడు కూల్చివేతలు చేస్తోందని విమర్శలు గుప్పించారు. అప్పుడు ఎలా అనుమతులు ఇచ్చారని, అక్రమ నిర్మాణాలకు రోడ్లు, విద్యుత్ సదుపాయము, నీటి సదుపాయం ఎలా కల్పించారని ప్రశ్నించారు. ఈ మేరకు ఢిల్లీలో కిషన్ రెడ్డి శనివారం మాట్లాడుతూ.. అక్రమ నిర్మాణాలకు రోడ్లను నిర్మించి సదుపాయాలు ఎలా కల్పించారని ప్రశ్నించారు. ఇప్పు డు అవన్నీ కూడా లోతుగా చర్చించాల్సిందేనని అన్నారు. ఏ చర్యలైనా, చట్టమైనా అందరికీ సమానం గా వర్తింప చేయాలని, ఇష్టం వచ్చినట్లు చేస్తామంటే సరికాదని హితవు పలికారు. గతంలో అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# ఎన్-కన్వెన్షన్ నేలమట్టం

**తమ్మిడికుంటలో సినీ నటుడు నాగార్జునకు చెందిన కట్టడంపై హైడ్రా చర్యలు.. శనివారం ఉదయమే కూల్చివేతలు ప్రారంభం.. ఎఫ్టీఎల్‌లో ఉన్నందుకేనన్న హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**హైదరాబాద్- మాదాపూర్:** మాదాపూర్‌లో సినీ నటుడు అక్కినేని నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ ఫంక్షన్‌హాలును హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ ఎసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు శనివారం ఉదయం నేలమట్టం చేశారు. తమ్మిడికుంట చెరువును ఆక్రమించి అనుమతి లేని నిర్మాణాలతో వ్యాపారం చేస్తున్నారంటూ హైడ్రా ఈ కూల్చివేత చర్యలు చేపట్టింది. ఉదయం ప్రారంభించి.. మధ్యాహ్నం లోపు ప్రధాన కట్టడాలను కూలగొట్టగా.. మధ్యాహ్నానికి హైకోర్టు స్టే ఉత్తర్వులివ్వడంతో అధికారులు వెనుదిరిగారు. తమ్మిడికుంటను ఆక్రమించి ఎన్ కన్వెన్షన్‌ను నిర్మించినందున దాన్ని కూల్చేయాలంటూ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, స్థానిక నేత కసిరెడ్డి భాస్కర్‌రెడ్డి నుంచి అందిన ఫిర్యాదులపై హైడ్రా విచారణ చేపట్టింది. చెరువు పూర్తిస్థాయి నీటి మట్టం (ఎఫ్టీఎల్), బఫర్‌జోన్‌లో కలిపి 113 కట్టడాలున్నాయని అధికారులు గుర్తించారు. వాటిలో అతి పెద్ద నిర్మాణమైన ఎన్ కన్వెన్షన్‌తో కూల్చివేతలను ప్రారంభించారు. ఉదయం ఆరు గంటలకే రెండు బుల్డోజర్లు, నాలుగు జేసీబీలు, పది డీఆర్ఎఫ్ ట్రక్కులతో అధికారులు హైటెక్‌సిటీ సైబర్‌టవర్స్ కూడలికి చేరుకున్నారు.

### ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేస్తున్న జేసీబీలు


హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాలతో వంద మంది పోలీసులు బందోబస్తుకు వచ్చారు. వీరంతా 6.10 గంటలకు ఎన్-కన్వెన్షన్‌కు చేరుకున్నారు. గ్యాస్ సిలిండర్లు, కంప్యూటర్లను బయట పెట్టుకునేందుకు సిబ్బందికి కొంత సమయం ఇచ్చారు. తర్వాత వారిని ఎఫ్టీఎల్ వెలుపల ఉన్న కార్యాలయ భవనంలో ఉండాలని సూచించారు. ఆ ప్రాంతానికి చేరుకునే అన్ని రోడ్లకు బారికేడ్లు పెట్టి, ప్రైవేటు వ్యక్తులను లోపలికి అనుమతించకుండా ఎన్-కన్వెన్షన్‌లోని కట్టడాలను ఒక్కొక్కటిగా నేలమట్టం చేశారు. లోపల ఉన్న భారీ ఫంక్షన్ హాల్, కార్యాలయం గది పోర్టికో, ప్రహరీ, ఇతరత్రా నిర్మాణాల కూల్చివేత మధ్యాహ్నం 12.30 గంటలకు పూర్తయింది. అనంతరం కొన్ని జేసీబీలు, బుల్డోజర్లు హైటెక్స్ వైపున ఉన్న ఆక్రమణలవైపు వెళ్లగా.. ఓ జేసీబీ ఎన్-కన్వెన్షన్ కట్టడానికి సంబంధించిన ప్రహరీ కూల్చివేత చేపట్టింది. గార్డెన్, ఫంక్షన్‌హాల్ పొడవునా ఉన్న ప్రహరీని పునాదులతో పెకలిస్తున్న క్రమంలో.. కూల్చివేతపై హైకోర్టు స్టే ఉత్తర్వులు ఇచ్చిందన్న సమాచారం వచ్చింది. దీంతో అధికార యంత్రాంగం వెనుదిరిగింది.

### చుట్టూ కూల్చివేతలు

తమ్మిడికుంట చెరువులోని ఎన్-కన్వెన్షన్‌తోపాటు చుట్టూ ఉన్న పలు ఇతర కట్టడాలనూ అధికారులు నేలమట్టం చేశారు. మెటల్ చార్మినార్ లోపలివైపున ఉన్న స్క్రాప్ గోదాములు, వర్క్‌షాపులు, నీటిని తోడి ట్యాంకర్లకు విక్రయించే షెడ్లు, ఇతరత్రా కలిపి 20కి పైగా నిర్మాణాలను కూల్చివేశారు. చెరువు వెనుకవైపు భారీగా పోగైన జీవ వ్యర్థాల మూటలను చూసి అధికారులు అవాక్కయ్యారు. గోశాల, క్రికెట్ నెట్లు, ఇతరత్రా నిర్మాణాలు, టీఎస్ఐఐసీ వైపు నుంచి చెరువులోకి - మిగతా 2వ పేజీలో

### అంగుళం కూడా ఆక్రమించలేదు: నాగార్జున

ఎన్-కన్వెన్షన్ పట్టా భూమిలో నిర్మాణమైందని, చెరువును అంగుళం కూడా ఆక్రమించలేదని సినీ నటుడు నాగార్జున శనివారం 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. అధికారుల చర్యలు తమ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఉన్నాయన్నారు. "స్టే ఆర్డర్లు, కోర్టు కేసులకు విరుద్ధంగా ఎన్-కన్వెన్షన్ కూల్చివేతలు చేపట్టడం బాధాకరం. కూల్చివేతకు గతంలో జారీ చేసిన నోటీసుపై కోర్టు స్టే ఉత్తర్వులిచ్చింది. వాటిని అధికారులు పట్టించుకోలేదు. తప్పుడు సమాచారంతో.. చట్టవిరుద్ధంగా చర్య తీసుకున్నారు. ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చారు. కేసు కోర్టులో ఉన్నప్పుడు ఇలా చేయడం సరికాదు. కోర్టు నాకు వ్యతిరేకంగా తీర్పునిస్తే.. నేనే భవనాలు కూల్చివేసుకునేవాడిని. అధికారుల చర్యల వల్ల.. మేం ఆక్రమణలకు పాల్పడ్డామని, అక్రమ కట్టడాలు చేపట్టామని ప్రజలకు తప్పుడు సంకేతాలు వెళ్లే అవకాశముంది. ఆ అభిప్రాయాన్ని పోగొట్టాలన్నదే మా ప్రధాన ఉద్దేశం. అధికారులు తీసుకున్న చట్టవిరుద్ధ చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం" అని నాగార్జున తెలిపారు.



### అవన్నీ అక్రమ నిర్మాణాలే: హైడ్రా

ఎన్-కన్వెన్షన్ కూల్చివేతపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సాయంత్రం ప్రకటన విడుదల చేశారు. 'ఎన్-కన్వెన్షన్ లీజుదారులుగా నాగార్జున, ప్రీతమ్‌రెడ్డి ఉన్నారు. దీన్ని చెరువులో కట్టారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులతో కలిసి కూల్చివేతలను చేపట్టాం' అని పేర్కొన్నారు. "హెచ్ఎండీఏ 2014లో తమ్మిడికుంట ఎఫ్టీఎల్, బఫర్‌జోన్‌లు గుర్తించి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదల చేసింది. 2016లో తుది నోటిఫికేషన్‌ను జారీచేసింది. 2014 నాటి ప్రాథమిక నోటిఫికేషన్ విడుదలయ్యాక ఎన్-కన్వెన్షన్ యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించగా.. ఎఫ్టీఎల్ నిర్ధారణకు చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించాలని కోర్టు ఆదేశించింది. దాని ప్రకారం అధికారులు మరోసారి ఎఫ్టీఎల్ సర్వే చేపట్టి 2017లో నివేదిక అందజేశారు. దానిపై సదరు సంస్థ మియాపూర్ అదనపు జిల్లా జడ్జి కోర్టులో వ్యాజ్యం వేయగా అది విచారణలో ఉంది. అంతే తప్ప.. ఈ వ్యవహారంపై ఏ న్యాయస్థానమూ ఇంతకుముందు స్టే ఇవ్వలేదు.



## ఎమ్మెల్యే పల్లా విద్యాసంస్థలపై కేసు

### నీటిపారుదల ఏఈ ఫిర్యాదుతో కేసు

### నిబంధనల ప్రకారమే భవన నిర్మాణాలు

### ప్రభుత్వం కక్ష కట్టింది: రాజేశ్వర్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్/హైదరాబాద్, ఆగస్టు 24:** బీఆర్ఎస్ నేత, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన విద్యాసంస్థలపై పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. రాజేశ్వర్‌రెడ్డికి చెందిన అనురాగ్ విద్యాసంస్థలు, గాయత్రి ఎడ్యుకేషనల్ ట్రస్టు.. మేడ్చల్ జిల్లాలోని నాడెం చెరువు బఫర్‌జోన్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టాయంటూ నీటిపారుదల శాఖ ఇచ్చిన ఫిర్యాదుతో ఈ కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం, వెంకటాపూర్ పంచాయతీ, కొర్రెముల రెవెన్యూ పరిధిలోని 813 సర్వే నంబర్‌లో ఈ విద్యాసంస్థలు పలు నిర్మాణాలు చేపట్టాయి. అయితే నాడెం చెరువుకు 30 మీటర్ల బఫర్‌జోన్ వదిలిపెట్టి నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా, సదరు విద్యాసంస్థల యాజమాన్యం ఈ నిబంధనల్ని ఉల్లంఘిస్తూ అక్రమంగా నిర్మాణాలు చేపట్టిందన్న ఆరోపణలు వచ్చాయి.

## హైకోర్టు స్టే ఎలా ఇస్తుంది?

### ఎన్ కన్వెన్షన్‌ను కూల్చాలని చెప్పింది కదా: రఘునందన్



**హైదరాబాద్, ఆగస్టు 24:** ఎన్ కన్వెన్షన్ కూల్చివేతపై హైకోర్టు స్టే ఇవ్వడం విస్మయం కలిగిస్తోందని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఆ కన్వెన్షన్ మూడున్నర ఎకరాల చెరువు భూమిని కబ్జా చేసిందని గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం మార్కింగ్ కూడా ఇచ్చిందని తెలిపారు. హైకోర్టు చెబితేనే నాడు సర్వే చేయించారని గుర్తు చేశారు. చెరువుల ఎఫ్టీఎల్, బఫర్‌జోన్లలో నిర్మాణాలను నోటీసులు ఇవ్వకుండానే కూలగొట్టాలని దేశ అత్యున్నత న్యాయస్థానమే ఆదేశించిందని గుర్తు చేశారు. అయినా ఎన్ కన్వెన్షన్ వ్యవహారంపై హైకోర్టు స్టే ఇవ్వడమేంటని ప్రశ్నించారు. కళ్లకు ఉన్న గంతలను తొలగించి భాగ్య నగరవాసులను కాపాడాలని కోరారు. ఎన్ కన్వెన్షన్‌పై గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పులను చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సర్వే, మార్కింగ్ చేసిన తర్వాత కూల్చివేయాలని చెప్పాలి గానీ, స్టే ఇవ్వడమేంటని అన్నారు. అలా చేయడం వల్ల మీ కంటే ముందు న్యాయమూర్తి ఇచ్చిన ఉత్తర్వులను కాదనాలా..? అని ప్రశ్నించారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో రఘునందన్ మీడియాతో మాట్లాడారు. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేయాలని 2014లోనే హైకోర్టు ఉత్తర్వులిస్తే ఎందుకు ఇన్నాళ్లు మీనమేషాలు లెక్కించారని.. దాని వెనక ఉన్న లాలూచీ ఏంటని మునిసిపల్ శాఖ మాజీ మంత్రి కేటీఆర్‌ను నిలదీశారు.

## మహిళా కమిషన్‌కు కేటీఆర్ సారీ!

**'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం'పై వ్యాఖ్యలకు క్షమాపణ.. ఆమోదించిన కమిషన్**

**పునరావృతం అయితే చర్యలుంటాయని హెచ్చరిక**

**అక్కడే కేటీఆర్‌కు రాఖీ కట్టిన కమిషన్ సభ్యులు**

**వారంతా బీఆర్ఎస్ హయాంలో నియమితులు.. వారికి నోటీసులు జారీ చేస్తున్నాం: చైర్‌పర్సన్**



**హైదరాబాద్, ఆగస్టు 24:** మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శనివారం రాష్ట్ర మహిళా కమిషన్ ముందు హాజరై వివరణ ఇచ్చారు. తన వ్యాఖ్యలకు విచారం వ్యక్తం చేశారు. ఆయన క్షమాపణలను కమిషన్ ఆమోదించినట్లు చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ప్రకటించారు. మహిళలను కించపరిచేలా, అసభ్యకరంగా మరోసారి మాట్లాడొద్దని కేటీఆర్‌కు సూచించారు. పునరావృతమైతే తగిన చర్యలుంటాయని హెచ్చరించారు. కేటీఆర్ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారన్న అభియోగాలను సుమోటోగా తీసుకున్న రాష్ట్ర మహిళా కమిషన్ కేటీఆర్‌కు ఇటీవల నోటీసులు జారీ చేసింది. కేటీఆర్ శనివారం ఉదయం 11 గంటలకు విచారణకు హాజరై వివరణ ఇచ్చిన అనంతరం చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ట్వీట్ చేశారు. మహిళలపై చేసిన వ్యాఖ్యల పట్ల కేటీఆర్ విచారం వ్యక్తం చేశారని, క్షమాపణలు చెప్పారని, అలాంటి ప్రకటనలు సరికాదని, తనలాంటి నాయకత్వ స్థాయికి అలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, సరికాదని కేటీఆర్ అంగీకరించారని వెల్లడించారు. భవిష్యత్‌లో అలాంటి వ్యాఖ్యలు చేయొద్దని కమిషన్ సూచించిందని చెప్పారు. విచారణకు కేటీఆర్ వెంట మాజీ మంత్రి సబిత, ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, హరిప్రియా నాయక్, సత్యవతి రాథోడ్ వచ్చారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లకు మధ్య తోపులాట జరిగింది. పరస్పరం భౌతిక దాడులకు పాల్పడ్డారు. ఉద్రిక్త వాతావరణం ఏర్పడటంతో పోలీసులు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు సహా పలువురు కాంగ్రెస్ నాయకురాళ్లను అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు. కాగా, కమిషన్ ముందు హాజరవ్వడానికి వచ్చిన కేటీఆర్‌కు చైర్మన్ చాంబర్‌లోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నియమితులైన కమిషన్ సభ్యులు ఆరుగురు రాఖీ కట్టారు. దీనిపై చైర్‌పర్సన్ శారద తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగురు సభ్యులకు నోటీసులు ఇవ్వాలని, న్యాయ సలహా అనంతరం తదుపరి చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సభ్యులకు ముందే హెచ్చరించినప్పటికీ సభ్యుల ప్రవర్తన అనుచితంగా, కమిషన్ నియమాలకు విరుద్ధంగా ఉందని అభిప్రాయపడ్డారు. కమిషన్ నిష్పాక్షికతను, విశ్వసనీయతను దెబ్బతీసేలా - 2వ పేజీలో

### మాపై దాడులు చేయించారు: సునీతరావు


కేటీఆర్ కమిషన్ ముందు, ట్విట్టర్‌లో కాకుండా బస్సు ఎక్కి మహిళలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు సునీతారావు డిమాండ్ చేశారు. మహిళా కమిషన్ కార్యాలయం వద్ద.. అడ్డమీది కూలోళ్లను తీసుకొచ్చి తమపై కేటీఆర్ దాడులు చేయించారని ఆరోపించారు. దీన్ని సుమోటో కేసుగా తీసుకుని కేటీఆర్‌పై కేసు పెట్టాలని మహిళా కమిషన్‌ను కోరారు. మహిళా కమిషన్ కార్యాలయానికి కేటీఆర్ విచారణ కోసం వెళ్లారా.. లేక దాడుల కోసమా అని మహిళా కార్పొరేషన్ చైర్మన్ బి.శోభారాణి ప్రశ్నించారు. తప్పును ఒప్పుకొని క్షమాపణలు అడగడానికి వచ్చిన కేటీఆర్.. మందిమార్బలంతో గొడవ ఎందుకు చేయించారని ప్రశ్నించారు.

### వాల్మీకి స్కాంలో తెలంగాణ నేతల హస్తం: కేటీఆర్

కర్ణాటక ప్రభుత్వాన్ని కుదిపేస్తున్న వాల్మీకి స్కామ్ వ్యవహారంలో తెలంగాణ నాయకులు, వ్యాపారవేత్తల హస్తం ఉందని కేటీఆర్ ఆరోపించారు. అలాంటి వారిపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వాల్మీకి స్కామ్‌లో తలెత్తుతున్న ప్రశ్నలకు కాంగ్రెస్ అగ్రనేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "ఎస్టీ కార్పొరేషన్ నుంచి రూ.45కోట్లు హైదరాబాద్‌లోని 9బ్యాంకు ఖాతాలకు బదిలీ చేశారు. ఆ ఖాతాలు ఎవరివి? వీ6 పేరుతో ఉన్న బిజినెస్ మీద ఆరోపణలు ఉన్నాయి. దాని యజమాని ఎవరు? వాల్మీకి స్కాంకు సంబంధించి హైదరాబాద్‌లో సిట్, సీఐడీ, ఈడీ దాడులు నిర్వహించిన తర్వాత కూడా ఈ వార్తలు తెలంగాణలో ఎందుకు రాలేదు?"అని కేటీఆర్ ప్రశ్నించారు.

## వడ్డీల భారం తగ్గించండి

**రుణాల పునర్వ్యవస్థీకరణకు సాయం చేయండి.. కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఉపముఖ్యమంత్రి భట్టి వినతి**



**ఢిల్లీ:** తెలంగాణలో గత భారాస ప్రభుత్వం అధిక వడ్డీలకు తీసుకున్న రుణాలు ఇప్పుడు భారంగా మారాయని, దీన్ని తగ్గించుకొనేందుకు వీలుగా రుణాల పునర్వ్యవస్థీకరణకు సాయం చేయాలని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. ఆయన శనివారం మధ్యాహ్నం ఇక్కడ కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. "గత ప్రభుత్వం తీసుకున్న రూ.31,795 కోట్ల బడ్జెటేతర రుణాలపై వడ్డీరేటు 10.75% నుంచి 11.25% వరకు ఉంది. ఇంత పెద్దఎత్తున వడ్డీ చెల్లింపు రాష్ట్రానికి భారంగా మారింది. అందుకే తక్కువ వడ్డీకి రుణాలు తీసుకుని వీటిని తిరిగి చెల్లించేందుకు కేంద్రసాయం కోరాం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా జీతాల కంటే ఎక్కువగా అప్పులు, వడ్డీలకే చెల్లించాల్సి వస్తోంది. అందుకే ఇలాంటి 8 అంశాలను కేంద్ర ఆర్థికమంత్రి దృష్టికి తీసుకెళ్లాం. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఇతరత్రా సహాయం కోసం విజ్ఞప్తి చేశాం. కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు, విభజన చట్టంలో రెండు రాష్ట్రాలకు సంబంధించిన నిధుల పంపిణీ సమస్యల్లో కొన్ని ఇప్పటికీ అపరిష్కృతంగా మిగిలిపోయాయి. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల మధ్య జరిగిన విద్యుత్ లావాదేవీలకు సంబంధించి మాకు రావాల్సిన నిధులిప్పించాలని కోరాం. 2014-15లో కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన రెండు రాష్ట్రాల నిధులను ఆంధ్రప్రదేశ్ ఖాతాలోనే జమ చేశారు. అందులో తెలంగాణ వాటాను ఇప్పించాలని కోరాం. వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి సంబంధించి 2019-20 నుంచి 2023-24

## పకడ్బందీగా ఎరువుల పంపిణీ

### బ్లాక్ చేస్తే లైసెన్స్‌ల రద్దు

### మంత్రి తుమ్మల ఆదేశాలు

**హైదరాబాద్:** తెలంగాణలో వానాకాలం సీజన్‌లో ఎరువుల పంపిణీ పకడ్బందీగా జరగాలని, జిల్లా కేంద్రాల నుంచి మండల కేంద్రాలకు, గ్రామాలకు అవసరమైన ఎరువులను ముందస్తుగా నిల్వ చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. జిల్లా, డివిజన్, మండల అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని, ఎక్కడైనా నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవాలని, డీలర్లు బ్లాక్ చేస్తే

# కేటీఆర్‌కు నిరసన సెగ.. మహిళా కమిషన్ వద్ద ఉద్రికత్త

**హైదరాబాద్:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్ర మహిళా కమిషన్ ఆఫీసుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్‌ను అడ్డుకునే ప్రయత్నం చేశారు మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు. ఈ క్రమంలోనే కేటీఆర్ వ్యాఖ్యలకు వ్యతిరేకరంగా నిరసనలు తెలుపుతున్నారు. కాగా, రాష్ట్ర ?మహిళా కమిషన్(బుద్ధ భవన్) ఆఫీసు వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా కేటీఆర్‌ను కమిషన్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మహిళా కమిషన్ ముందు వివరణ ఇచ్చేందుకు ఆఫీసుకు వచ్చిన కేటీఆర్ ఆరోజు ఆఫీసుకు వచ్చారు. కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో మహిళా కాంగ్రెస్ నేతలు కమిషన్ వద్దకు భారీ సంఖ్యలో చేరుకున్నారు. అనంతరం, కేటీఆర్ అక్కడికి చేరుకోగానే మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు కేటీఆర్ వాహనాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారు. కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మహిళలకు కేటీఆర్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. దీంతో, అక్కడే ఉన్న బీఆర్ఎస్ కార్యకర్తలు.. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో, బందోబస్తులో ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో అక్కడ తోపులాట, ఉద్రికత్త చోటుచేసుకుంది. ఈ తోపులాటలో పలువురు గాయపడినట్టు తెలుస్తోంది. మరోవైపు.. బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం జరిగినట్టు కూడా సమాచారం.

# వరంగల్ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి: మంత్రి పొంగులేటి

**వరంగల్:** వరంగల్ పట్టణాన్ని తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని ఆయన కార్యాలయంలో కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (కుడా) అధికారులు, సంబంధిత శాఖల ఆఫీసర్లతో వరంగల్ నగర అభివృద్ధిపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని విస్తృత పరచడానికి, పలు అభివృద్ధి పనులు చేపట్టడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు గతంలో సమావేశాలు నిర్వహించామని మంత్రి తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆయన సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని మంత్రి అన్నారు. ఇప్పటి వరకు కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, రోడ్లు భవనాలు శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన, కుడా వైస్ చైర్మన్, కమీషనర్ అశ్విని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ గౌతమ్, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కన్సల్టెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఎన్-కన్వెన్షన్ నేలమట్టం

(మొదటి పేజీ తరువాయి)

చొచ్చుకొస్తున్న చెత్తకుప్పలు, నిర్మాణ వ్యర్థాల గుట్టల విషయంలోనూ చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. హైడ్రా విడుదల చేసిన తమ్మిడికుంట చెరువు శాటిలైట్ చిత్రం ఇది. ఇందులో ముదురు నీలిరంగు వలయం లోపల ఉన్నది ఎఫ్‌టీఎల్ పరిధి. దానికి, లేత నీలిరంగు వలయానికి మధ్యన ఉన్నది బఫర్‌జోన్ ప్రదేశం.

# మహిళా కమిషన్‌కు కేటీఆర్ సారీ!

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరించారని అభిప్రాయపడ్డారు. వీరిపై న్యాయపరమైన చర్యలకు ఉపక్రమించనున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. రాఖీ కట్టడం తప్పు కాదని, కమిషన్ కార్యాలయంలో కట్టడం సమంజసం కాదని చెప్పారు.

**కమిషన్‌పై గౌరవంతోనే హాజరయ్యా:** కమిషన్‌పై గౌరవంతోనే స్వయంగా హాజరై నోటీసులకు సమాధానం ఇచ్చానని కేటీఆర్ అన్నారు. ఛైర్‌పర్సన్‌ను కలిసి తన వ్యాఖ్యలపై వివరణ ఇచ్చిన అనంతరం మీడియాతో మాట్లాడారు. యధాలాపంగా చేసిన వ్యాఖ్యలపై ఇదివరకే క్షమాపణలు కోరానని చెప్పారు. తనకు మద్దతుగా కమిషన్ కార్యాలయానికి వచ్చిన బీఆర్ఎస్ మహిళా కార్యకర్తలపై కాంగ్రెస్ మహిళా కార్యకర్తలు దాడులు చేయడాన్ని ఖండిస్తున్నానని చెప్పారు. ఎమ్మెల్యేలు సబిత, సునీత మాట్లాడుతూ, ముఖ్యమంత్రి తమపై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం డౌన్ డౌన్ నినాదాలు చేశారు. కాగా, కేటీఆర్‌కు కమిషన్ సభ్యులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలపడం విడ్డూరంగా ఉందని బీజేపీ నాయకురాలు మాధవి విమర్శించారు. విచారణకు పిలిచిన వారందరికీ రాఖీలతో స్వాగతం పలుకుతారా?అని ప్రశ్నించారు.

# రాష్ట్రవ్యాప్తంగా 4,600 డెంగీ కేసులు

**హైదరాబాద్:** సీజనల్ వ్యాధుల విషయంలో అప్రమత్తంగా ఉన్నామని ప్రజారోగ్య సంచాలకులు డాక్టర్ రవీందర్‌నాయక్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి సర్వే చేయడంతో పాటు రక్త నమూనాలు సేకరించి అవసరమైన వారికి చికిత్స అందిస్తున్నామని పేర్కొన్నారు. హైదరాబాద్ కోఠిలోని ప్రజారోగ్య కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది ఇప్పటివరకు 4,600 పైగా డెంగీ కేసులు నమోదయ్యాయన్నారు. 10 జిల్లాల్లో ఈ ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. హైదరాబాద్ జిల్లాలో 1,697 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ఆ తరువాత సంగారెడ్డి, ఖమ్మం జిల్లాల్లో ఎక్కువ ఉన్నాయన్నారు. గతేడాది కంటే ఈ ఏడాది కేసులు ఎక్కువగా ఉన్నా ఆందోళనకు చెందాల్సిన అవసరం లేదని, జిల్లాల్లోని అధికారులతో సమన్వయం చేసుకొని తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.


# పకడ్బందీగా ఎరువుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

లైసెన్స్‌లు రద్దు చేయాలని ఆదేశించారు. శనివారం ఆయన సచివాలయంలో ఎరువుల పంపిణీపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..."వానాకాలం సీజన్‌కు 10,41,000 టన్నుల యూరియా, 2.40 లక్షల టన్నుల డీఏపీ, 10 లక్షల టన్నుల కాంప్లెక్స్, 0.60 లక్షల టన్నుల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులు అవసరం కాగా ఇప్పటికి 10.88 లక్షల టన్నుల యూరియా, 2.34 లక్షల టన్నుల డీఏపీ, 9.18 లక్షల టన్నుల కాంప్లెక్స్, 45 వేల టన్నుల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను రాష్ట్రానికి తెప్పించాం. ఏప్రిల్ నుంచి శనివారం వరకు 6.71 లక్షల టన్నుల యూరియా, 1.97 లక్షల టన్నుల డీఏపీ, 6.02 లక్షల టన్నుల కాంప్లెక్స్, 15 వేల టన్నుల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులు రైతులు కొనుగోలు చేశారు. మిగిలిన వాటిని ఎప్పటికప్పుడు పంపిణీ చేయాల"ని మంత్రి సూచించారు.

# ఐకానిక్ వంతెనకు వచ్చే నెలలో టెండర్లు

### రాష్ట్ర మంత్రి జూపల్లికి చెప్పిన కేంద్ర మంత్రి గడ్కరీ



**దిల్లీ:** కృష్ణా నదిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లను కలుపుతూ సోమశిల వద్ద తలపెట్టిన కేబుల్ ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్ల ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని కేంద్ర రహదారి, రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ చెప్పారు. తెలంగాణలోని వివిధ జాతీయ రహదారుల పనుల గురించి శనివారం రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కలిసి విజ్ఞప్తి చేసినప్పుడు ఆయన ఈమేరకు హామీ ఇచ్చారు. త్వరలో అవసరమైన ప్రక్రియలన్నీ పూర్తిచేసి సెప్టెంబరు నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని గడ్కరీ చెప్పినట్లు జూపల్లి వెల్లడించారు. "తెలుగు రాష్ట్రాలను కలుపుతూ కృష్ణానదిపై రూ.1,082.56 కోట్లతో ప్రకటించిన ప్రతిష్ఠాత్మక తీగల వంతెన నిర్మాణం రెండేళ్లుగా ముందుకు సాగలేదన్న విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి తగు చర్యలు తీసుకోమని కోరాను. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే తెలంగాణ నుంచి తిరుపతికి 70-80 కిలోమీటర్ల దూరం తగ్గి గంటన్నర ప్రయాణ సమయం ఆదా అవుతుంది. నేను ప్రాతినిధ్యం వహిస్తున్న కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తిచేయాలని కోరినప్పుడు గడ్కరీ సానుకూలంగా స్పందించారు" అని జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. అలాగే ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని అలంపూర్ ఎక్స్ రోడ్డు(ఎన్‌హెచ్ 44) నుంచి నల్గొండ(ఎన్‌హెచ్ 565) వరకు 203.5 కిలోమీటర్ల రహదారిని జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయాలని కోరినట్లు చెప్పారు. దీనిపై పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని గడ్కరీ హామీ ఇచ్చినట్లు జూపల్లి వెల్లడించారు. కేంద్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు కలిశారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణలో పర్యాటకరంగం అభివృద్ధికి కేంద్ర సహకారం అవసరమని, అందుకే షెకావత్‌ను కలిసి నిధులు కోరినట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నూతన పర్యాటక విధానం తీసుకొచ్చి రాష్ట్రాన్ని ఈ రంగంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు కృషిచేస్తామని చెప్పారు. ఆయన వెంట రాష్ట్ర పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణిప్రసాద్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ ప్రకాశ్‌రెడ్డి తదితరులున్నారు.



# సెప్టెంబరు 15లోపు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

### ఆర్మూర్ నిరసన సభలో రైతు సంఘాలు..

**నిజామాబాద్:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి.. రైతులకు సెప్టెంబరు 15వ తేదీలోపు రూ.2 లక్షల రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయాలని రైతు సంఘాలు డిమాండ్ చేశాయి. లేనిపక్షంలో తమ తదుపరి కార్యాచరణ ప్రకటించి పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించాయి. శనివారం నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన సభకు జిల్లాలోని పలు ప్రాంతాల రైతు సంఘాల సభ్యులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అర్హులైన రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతు ఐక్య కార్యాచరణ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ.. రుణమాఫీకి ప్రభుత్వం ఎలాంటి షరతులు విధించకూడదని కోరారు. ప్రతి సీజన్‌కు రైతుభరోసా కింద ఎకరాకు రూ.7,500 చొప్పున రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన తీర్మానపత్రాన్ని ఆర్మూర్ ఆర్డీవో రాజాగౌడ్‌కు అందజేశారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, జీవన్‌రెడ్డి, భాజపా నాయకులు పల్లె గంగారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి తదితరులు నిరసన సభలో పాల్గొని ప్రసంగించారు.

# త్వరలో ఆర్పీఎస్ బకాయిలు రూ.200 కోట్లు

### ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి పొన్నం హామీ

### ఉత్తమ సేవలకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానం



**హైదరాబాద్, ఆగస్టు 24:** ఆర్టీసీ ఉద్యోగుల శ్రమ, కష్టాన్ని ప్రభుత్వం గుర్తించిందని, పెండింగ్‌లో ఉన్న రూ.200 కోట్ల ఆర్పీఎస్ బాండ్ డబ్బులను త్వరలో సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహాలక్ష్మి పథకంలో ఇప్పటివరకు 81 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుని, రూ.2,750 కోట్లు ఆదా చేసుకున్నార న్నారు. శనివారం హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి ఆర్టీసీ కళా భవన్‌లో నిర్వహించిన ఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులకు ప్రగతిచక్ర అవార్డుల ప్రదానోత్సవ సభలో మంత్రి పొన్నం మాట్లాడారు. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ కొత్త బస్సులు కొంటుందన్నారు. ఇప్పటికే 3,035 పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, నియామక ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ మాట్లాడుతూ పీఎఫ్, సీసీఎస్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అత్యుత్తమ సేవలందించిన 124 మంది ఉద్యోగులకు పురస్కారాలు ప్రదానం చేశారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ బస్టాండ్ అవార్డు ఖమ్మం నూతన బస్టాండ్‌కు, ఉత్తమ డిపో అవార్డు సత్తుపల్లి డిపోకు లభించాయి. ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతంతో మరణించిన వరంగల్-2 డిపోకు చెందిన డ్రైవర్ మెరుగు సంపత్ కుటుంబ సభ్యులకు రూ.1.15కోట్ల బీమా చెక్‌ను మంత్రి పొన్నం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ డిప్యూటీ జోనల్ హెడ్ అరుణ్ కుమార్, రీజనల్ హెడ్ సత్యం పలుగుల పాల్గొన్నారు.

# కేటీఆర్‌కు రాఖీ కట్టిన ఆరుగురు మహిళా కమిషన్ సభ్యులు

### నోటీసులు జారీ చేసిన ఛైర్‌పర్సన్



**నారాయణగూడ:** మహిళా కమిషన్ ముందు శనివారం హాజరైన భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు కమిషన్‌లోని ఆరుగురు సభ్యులు రాఖీ కట్టడంపై ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించాలని హెచ్చరించారు. కమిషన్ ప్రాంగణంలోకి సెల్‌ఫోన్లకు అనుమతి లేకపోయినా రహస్యంగా తీసుకెళ్లి.. రాఖీ కట్టిన వీడియోలను చిత్రీకరించడంపై మండిపడ్డారు. రాఖీ కట్టిన ఆరుగురు సభ్యులకు నోటీసులు ఇవ్వాలని కార్యదర్శిని ఆదేశించారు. న్యాయ సలహాలు తీసుకున్న తర్వాత సభ్యులపై చర్యలు తీసుకోవడానికి కమిషన్ సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# సెప్టెంబరు 1 నుంచి ఐసెట్ కౌన్సెలింగ్

### షెడ్యూల్ ప్రకటించిన ప్రవేశాల కమిటీ

**హైదరాబాద్:** రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో ఎంబీఏ, ఎంసీఏ సీట్ల భర్తీకి సెప్టెంబరు 1వ తేదీ నుంచి ఐసెట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో శనివారం ఐసెట్ ప్రవేశాల కమిటీ సమావేశం నిర్వహించారు. విద్యామండలి, ప్రవేశాల కమిటీ ఛైర్మన్ ఆచార్య ఆర్.లింబాద్రి, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ప్రవేశాల కమిటీ కన్వీనర్ ఎ.శ్రీదేవసేన, విద్యామండలి ఉపాధ్యక్షుడు ఎస్‌కే మహమూద్, ఐసెట్ కన్వీనర్ ఆచార్య నరసింహాచారి, క్యాంపు అధికారి బి.శ్రీనివాస్, ఇతర సభ్యులు సమావేశమై రెండు విడతల కౌన్సెలింగ్ షెడ్యూళ్లను ఖరారు చేశారు. సెప్టెంబరు 1 నుంచి 17వ తేదీ వరకు తొలి విడత, 20 నుంచి 28వ తేదీ వరకు చివరి విడత కౌన్సెలింగ్ జరుపుతారు. ఈ నెల 27న పూర్తిస్థాయి ప్రవేశాల నోటిఫికేషన్, మార్గదర్శకాలను వెబ్‌సైట్లో ఉంచనున్నారు.

# వడ్డీల భారం తగ్గించండి

(మొదటి పేజీ తరువాయి)

సంవత్సరాలకు రావాల్సిన నిధులు కూడా విడుదల చేయాలని విజ్ఞప్తి చేశాం. వీటికి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు. త్వరలోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి పరిష్కరిస్తామన్నారు. ఆమెకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ధన్యవాదాలు చెబుతున్నాం" అని భట్టి వివరించారు.

# వయనాడ్‌లో బాధితులకు సీతక్క పరామర్శ

### రూ.30 లక్షల సాయం అందజేత



**హైదరాబాద్:** తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క శనివారం కేరళ రాష్ట్రంలోని వయనాడ్‌కు వెళ్లి అక్కడ వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించారు. బాధితులను పరామర్శించి రూ.10 లక్షల నిత్యావసర వస్తువులను పంపిణీచేశారు. తనకు ఎంతో అనుబంధం ఉన్న వయనాడ్ ప్రజలకు నైతిక మద్దతు పలకడానికి వచ్చినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే సిద్దిఖీకి రూ.20 లక్షల చెక్కును అందజేశారు. ములుగు, ఆదిలాబాద్ జిల్లా స్థానిక నాయకులు నిత్యావసరాలు, దుస్తులు సేకరించారని, బాల వికాస్ వంటి స్వచ్ఛంద సంస్థలు సాయమందించాయని చెప్పారు.

# 'ఎన్' కన్వెన్షన్‌పై చర్యలు తీసుకోండి

### హైడ్రా కమిషనర్‌కు 21నే కోమటిరెడ్డి లేఖ

**మొయినాబాద్ రూరల్/హైదరాబాద్, ఆగస్టు 24:** ఎన్ కన్వెన్షన్‌పై చర్యలు తీసుకోవాలంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు ఈ నెల 21నేలేఖ రాశారు. ఫుల్ ట్యాంక్ లెవల్‌లో ఎత్తైన ప్రహరీ నిర్మించారని లేఖలో ప్రస్తావించారు. ఈ నిర్మాణాల వలన తమ్మిడికుంట చెరువులో నీటి పరిమాణం తగ్గిపోతుందని తెలిపారు. కాగా, చెరువుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా కమిటీ తన పని తాను చేస్తుందని, ఇందులో సందేహాలకు తావులేదని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లాలోని హిమాయత్‌నగర్‌లో ఆయన మాట్లాడారు. ఆక్రమణల తొలగింపుల్లో రాజకీయాలకు తావే లేదని, ఇటీవల కాంగ్రెస్ కీలక నేత ఫాంహౌసను సైతం కూల్చివేశారని గుర్తు చేశారు. 111జీవో విషయంలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకునే బాధ్యత తనదని, అధికారులు ఎవరైనా ఇబ్బంది పెడితే తన దృష్టికి తేవాలని నాయకులకు సూచించారు.

# 12 బోధనాసుపత్రులకు సూపరింటెండెంట్ల నియామకం

**హైదరాబాద్:** తెలంగాణలోని 12 బోధనాసుపత్రులకు ఇన్ ఛార్జి సూపరింటెండెంట్లు, 11 వైద్యకళాశాలలకు ఇన్‌ఛార్జి ప్రిన్సిపాళ్లను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీచేసింది. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఎస్.సంగీత, వరంగల్ ఎంజీఎంకు స్వర్ణకుమారి, జిల్లా టీబీ ఆసుపత్రికి సంజీవ్‌కుమారి, ప్రాంతీయ నేత్రవైద్యశాలకు రాజా భరత్‌కుమార్, హను మకొండ ప్రసూతి ఆసుపత్రికి రాజేశ్వరి, సీకేఎం ప్రసూతి ఆసుపత్రికి షర్మిల, సిద్దిపేట ఆసుపత్రికి మహాలక్ష్మి, నల్గొండ ఆసుపత్రికి అరుణకుమారి, సూర్యాపేటకు రాజ్యలక్ష్మి, రాజన్న సిరిసిల్లకు లక్ష్మీనారాయణ, నిర్మల్‌కు సరోజ, కుమురం భీం జిల్లా ఆసుపత్రికి ప్రకాశ్ జాదవ్ సూపరింటెండెంట్లుగా నియమితులయ్యారు. హనుమకొండ కాకతీయ వైద్యశాలకు ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా మురళీకృష్ణ, నిజామాబాద్‌కు శివప్రసాద్, నల్గొండకు శ్రీవాణి, భద్రాద్రి కొత్తగూడెం కళాశాలకు కేవీ రమణమూర్తి, రాజన్న సిరిసిల్లకు బి. లక్ష్మీనారాయణ, నిర్మల్‌కు వి.శ్రీనివాస్‌కుమార్, కామారెడ్డికి కల్యాణి శ్రీనివాస్, కరీంనగర్‌కు టి.కవిత, వికారాబాద్‌కు మల్లికార్జున్, భూపాలపల్లికి పి.రాజేంద్రప్రసాద్, కుమురం భీం వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌గా పి.సతీష్‌కుమార్ లను నియమించారు.





# మున్నూరుకాపులందరం రాజకీయాలకు అతీతంగా మరింత ఐకమత్యంతో ముందుకు సాగుదాం

సికింద్రాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే): మున్నూరుకాపులందరం రాజకీయాలకు అతీతంగా మరింత ఐకమత్యంతో ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. మనమంతా సంఘటితంగా ఉండడం ద్వారానే న్యాయమైన హక్కుల్ని, డిమాండ్స్ ను సాధించుకోగల్గుతామన్నారు. మున్నూరుకాపు సంఘం అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ శనివారం నగరంలోని రాజరాజేశ్వరీ గార్డెన్స్ హాలులో అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రభుత్వ విప్, అపెక్స్ కౌన్సిల్ ఛైర్మన్ ఆది శ్రీనివాస్, కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావులు మాట్లాడారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. చాలా కాలంగా మనం కోరుతున్న మున్నూరుకాపు కార్పోరేషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసి బడ్జెట్లో 50కోట్ల రూపాయలు కేటాయించారని తెలిపారు. అవసరమయితే మరిన్ని నిధులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా

## ఎంపీ వద్దిరాజు,విప్ ఆది మున్నూరుకాపులకు పిలుపు

ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో అత్యధిక సంఖ్యలో ఉన్న మనకు మంత్రివర్గంలో చోటు లేకపోవడం విచారకరమన్నారు. త్వరలో జరుగుతుందనుకుంటున్న మంత్రివర్గ విస్తరణలో మున్నూరుకాపు బిడ్డకు తప్పకుండా అవకాశం వస్తుందని భావిస్తున్నానన్నారు. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అపెక్స్ కౌన్సిల్ గౌరవ ఛైర్మన్‌గా కొనసాగేందుకు అంగీకరించడం పట్ల సమావేశం హర్షం ప్రకటించింది. కార్పోరేషన్ ఏర్పాటు చేసి 50కోట్లు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అపెక్స్ కౌన్సిల్ కృతజ్ఞతలు తెలిపింది.

మంత్రి వర్గములో మున్నూరు కాపులకు స్థానం కలిపించాలని కోరింది, బడుగు బలహీన వర్గాల ఆరాధ్యుడు, కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ పుంజాల శివశంకర్ గారి విగ్రహాన్ని నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయాల్సిందిగా సమావేశం ప్రభుత్వాన్ని కోరింది. సంఘం క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గా సుంకరి బాలకిషన్, సంఘానికి చెందిన వివిధ కుల సంఘాలను సమన్వయము చేసే బాధ్యత బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి అప్పగిస్తూ సబ్ కమిటీ కన్వీనర్ బాధ్యతలు అప్పగిస్తూ అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం చేయడం జరిగింది. సంఘం జిల్లా శాఖల అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యవర్గాలు,అసెంబ్లీ నియోజకవర్గాల కోఆర్డినేటర్ లు, మండల అధ్యక్షులు, కోఆర్డినేటర్ లతో విస్తృత స్థాయి సమావేశాన్ని అపెక్స్ కౌన్సిల్ త్వరలో ఏర్పాటు చేయాలని కౌన్సిల్ తీర్మానించింది. ఈ సమావేశంలో కౌన్సిల్ కోర్ కమిటీ సభ్యులు సీ.విఠల్, రౌతు కనకయ్య, మీసాల చంద్రయ్య, సుంకరి బాలకిషన్ రావు సభ్యులు శ్రీరామ్ చక్రవర్తి, సత్తుమల్లేషం మణికొండ వెంకటేశ్వర్లు, మరికల్ పోత సుధీర్ కుమార్, ఊసా రఘు, మామిండ్ల అంజయ్య, అనిల్ లవంగాల, వెంగల రమేష్, విష్ణు జగతి,ఆవుల రామారావు, కొత్త లక్ష్మణ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజు ఆశీస్సులు

సికింద్రాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే): రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కాబోయే వధూవరులు నాగేంద్ర-అశ్రితలను ఆశీర్వదించారు. ప్రముఖ జర్నలిస్ట్ చందు జనార్థన్-రాకుమారి(లత)ల కుమారుడు నాగేంద్ర హైదరాబాద్ నగరానికి చెందిన సుదుల ఆనంద్ (స్వర్గీయ)-పావని(ప్రతిభ)ల కుమార్తె ఆశ్రితల నిశ్చితార్థం హైదరాబాద్ పార్క్ హయత్ హెూటల్ కన్వెన్షన్ హాలులో శనివారం ఘనంగా జరిగింది. ఈ శుభ కార్యానికి ఎంపీ రవిచంద్ర తన ఆప్త మిత్రులు సీ.విఠల్, ఊసా రఘులతో కలిసి హాజరై కాబోయే వధూవరులు నాగేంద్ర -అశ్రితలకు పుష్పగుచ్ఛమిచ్చి అక్షింతలు వేసి ఆశీస్సులు అందజేశారు. శుభాకాంక్షలు తెలిపారు.

## అలరించిన చిన్ని కృష్ణుడు గోపికమ్మలు



జూబ్లీహిల్స్ ఆగస్టు 24 (వాయిస్ టుడే) బోరబండ స్వరాజ్ నగర్ లో ఉన్న రాక్స్ టౌన్ హై స్కూల్ లో శ్రీ క్రిష్ణ జన్మాష్టమి వేడుకలు ఆట పాటలతో నృత్యాలతో పండగలా జరిగాయి.పిల్లలు క్రిష్ణ గోపికల లాగా రావడం ప్రత్యేక ఆకర్షణ లాగా నిలిచారు. వేషధారణలతో విచ్చేసి విద్యార్థులు ఉట్టి కార్యక్రమం నిర్వహించారు,తల్లి తండ్రులు పిల్లలు. ఈ యొక్క కార్యక్రమంలో విజయ్ కుమార్, (కరస్పాండెంట్ రాక్స్ టౌన్ హై స్కూల్), హెడ్‌మస్టర్ పక్యావతి, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ





### బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్లో ట్రాఫిక్ నిబంధనల అవగాహన సధస్సు

### ముఖ్య అతిథులుగా మల్కాజ్గిరి ట్రాఫిక్ ఏసిపి ఎం. శ్రీనివాసరావు, ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ పి.పరుశురాం, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ ఎ. సూర్య నాయక్, పాఠశాల ప్రిన్సిపల్ తనూజ.

వాయిస్ టుడే న్యూస్, ఆగస్టు 24 బోడుప్పల్ : బోడుప్పల్ పల్లవి మోడల్ స్కూల్ లో శనివారం రోజు జనాభా పెరుగుదల వల్ల మనం ఎదుర్కొంటున్న సమస్యలలో ట్రాఫిక్ సమస్య ఒకటి. ఈ ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే మనకు ప్రమాదం వచ్చే అవకాశం చాలా ఎక్కువ. ఈ విషయాన్ని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, పాఠశాల స్కూల్ డ్రైవర్లకు, ప్రైవేట్ వాహనాల డ్రైవర్లకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో పల్లవి మోడల్ స్కూల్ బోడుప్పల్ లో ట్రాఫిక్ నియమాల అవగాహన సదస్సు ను నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి ట్రాఫిక్ ఏసిపి శ్రీ ఎం.వి శ్రీనివాసరావు, ఘట్కేసర్ ట్రాఫిక్ సిఐ శ్రీ పి. పరశురాం, ఉప్పల్ ట్రాఫిక్ సిఐ ఏ సూర్య నాయక్, మరియు పాఠశాల ప్రిన్సిపల్ తనూజ పాల్గొన్నారు. ఇందులో భాగంగా ముఖ్య అతిథి శ్రీనివాస రావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని వారు వాహనాలను నడపరాదని తెలియజేశారు. దీనివల్ల నడిపిన వారే కాకుండా తల్లిదండ్రులకు కూడా శిక్షార్హులవుతారని తెలియచేశారు. వాహనాలలో కూడా పరిమితికి మించకుండా ప్రయాణికులు ప్రయాణించకూడదని తెలియజేశారు. అవసరమైతే విద్యార్థులు తల్లిదండ్రులను మరియు వాహన డ్రైవర్లను ఈ నిబంధనల గురించి చర్చించమని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి శిక్షలు అమలు అవుతాయని తెలియజేశారు. మత్తు పదార్థాలను సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలు నడపడం ఇలాంటి కార్యక్రమాలకు ఒడిగట్టకూడదని తెలియజేశారు. విద్యార్థిని, విద్యార్థులు ఆత్మస్థైర్యంతో జీవితంలో ఎదురయ్యే సమస్యలను అధిగమించుకుంటూ బంగారు భవిష్యత్తులోకి అడుగు పెట్టాలని తెలియచేశారు. బాలికలు కూడా ఆత్మరక్షణ గురించి ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలియజేశారు. తదనంతరం పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి తనూజ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఎవరు కూడా వాహనాలు నడపరాదని తెలియజేశారు. ప్రైవేట్ వాహనాలలో పాఠశాలకు వచ్చే విద్యార్థులందరూ పరిమితికి మించకుండా ఉండాలని తెలియజేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన ఎడల పాఠశాల యాజమాన్యం వారు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

## జిట్టాను పరామర్శించిన కేటీఆర్



ఎల్బీనగర్ ఆగస్టు 24 (వాయిస్ టుడే)అనారోగ్యం కారణంగా గత కొన్ని రోజులుగా హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పార్టీ సీనియర్ నాయకులు జిట్టా బాలకృష్ణా రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్యం వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అదే విధంగా జిట్టా బాలకృష్ణా రెడ్డి కుటుంబ సభ్యులతోనూ కేటీఆర్ మాట్లాడారు. ధైర్యంగా ఉండాలని, జిట్టా కోలుకుంటున్నారని డాక్టర్లు చెప్పినట్లు వారికి సూచించారు. పరామర్శించిన వారిలో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి టిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆంజనేయ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నీలాగా రాజభోగాలు అనుభవించేందుకు నాకు ఫామ్ హౌస్ లేదు కేటీఆర్

### టి పి సి సి క్యాంపెయిన్ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కేటీఆర్ పై ఘాటు విమర్శలు



ఎల్బీనగర్ ఆగస్టు 24 ( వాయిస్ టుడే): వారానికి నాలుగు సార్లు వెళ్లి ఎంజాయ్ చేయడానికి నీకు జన్వాడలో ఫామ్ హౌస్ ఉంది నీలాగా 111 జీవో కు వ్యతిరేకంగా నిర్మించిన నీవు ఆ ఫామ్ హౌస్ ను బినామీ పేర్లతో మెయింటెన్ చేస్తున్నావ్ అని కేటీఆర్ పై మధు యాష్కి ఘాటు విమర్శలు చేశారు. నీలాగా నాకు అలా విలాసవంతమైన ఫామ్ హౌస్ లు లేవు కేటీఆర్. నేను ప్రజల్లో ఉండేటోన్ని. అందరిలా సాధారణ జీవితాన్ని లీడ్ చేస్తాను అని వివరించారు. మాకు గండిపేట దగ్గర మామిడి తోట, సపోటా తోట ఉన్న మాట వాస్తవమే నని తెలిపారు. అక్కడ వాచ్ మెన్ కుటుంబం ఉండడం కోసం పాతబడిన చిన్న నిర్మాణం తప్పా ఫామ్ హౌస్ లేదు అని తెలిపారు. అయినా ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో వ్యవసాయం, తోటల పెంపకం చేయొచ్చు అనే కనీస అవగాహన నీకు లేనట్లుంది. కానీ నాకు ఫామ్ హౌస్ ఉన్నట్లు.అది ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో ఉన్నట్లు కేటీఆర్ ఇటీవల పలుమార్లు ప్రస్తావించడం సిగ్గుచేటు అని విమర్శించారు. నాకు ఫామ్ హౌస్ ఎక్కడ ఉందో ఎంత విలాసంగా నిర్మించుకున్నానో కేటీఆర్ చూపించడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. అబద్దాలు, చిల్లర మాటలు మాట్లాడడం ఇకనైనా మానుకో కేటీఆర్ కు హితవు పలికారు.



## మేమూ జర్నలిస్టులమే... మాకూ ఇవ్వండి ఇళ్ళ స్థలాలు

### మంత్రి పొంగులేటికి గ్రేటర్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ నేతల విజ్ఞప్తి

గ్రేటర్ హైదరాబాద్ లో పనిచేస్తున్న మేమూ జర్నలిస్టులమేనని, మాకూ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ నాయకులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్, డైరెక్టర్లు రామారావు, ఉగ్రసీన్ తదితరులు శనివారం సచివాలయంలో మంత్రి పొంగులేటిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య తమ సొసైటీ వివరాలను మంత్రికి వివరించారు. దాదాపు పదిహేను సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీ ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరిస్తూ, ఆ సొసైటీలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని,అదే సమయంలో తమ సొసైటీకి కూడా స్థలం కేటాయించి అర్హులైన జర్నలిస్టులకు న్యాయం చేయాలని కోరారు. 2008లో ఏర్పడిన తమ సొసైటీలో దాదాపు 1400 మంది జర్నలిస్టులున్నారని, వీరిలో చాలా మంది సీనియర్ జర్నలిస్టులు ఇళ్ల స్థలాల కోసం గత పదిహేనేళ్ళుగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్లు కాలయాపన చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులంతా తమకు కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయం చేస్తుందన్న నమ్మకంతో ఉన్నారని మంత్రితో అన్నారు.

**అర్హులైన జర్నలిస్టులందరికీ ఇస్తాం**

రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి కోర్టు ఆదేశం మేరకు మొదట ఇవ్వడం జరుగుతుందని, మిగతా సొసైటీల కు త్వరలో ఇస్తామని హామీ ఇచ్చారు.

## కడుపు నొప్పి భరించలేక.. ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- కడుపు నొప్పితో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ ఓ యువకుడు బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన సంఘటన వివరాల ప్రకారం రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న పులివర్తి సందీప్ (25)లు వృత్తిరీత్యా ప్లంబర్ పనిచేసేవారని, ఇటీవల అతనికి కడుపులో నొప్పి రావడం, గత రెండు మూడు నెలలుగా ఎలాంటి పనులు లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తాళలేక వారు ఉంటున్న బిల్డింగ్ 3 అంతస్తు పై నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి తల్లి పులివర్తి నాగమణి శనివారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పల్ ఎస్సై కోటి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# విమానాశ్రయ స్థాయి కంటే అత్యున్నతంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

**రైల్వేశాఖ సహాయ మంత్రి రవణీత్ సింగ్**

**హైదరాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్ల అభివృద్ధికి ప్రతిపాదనలు తుది దశలో**

**దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్**



సికింద్రాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పూర్తిగా రూపాంతరం చెందుతుందని, భారతదేశపు ఆకాంక్షలను ప్రతిబింబించేలా విమానాశ్రయాల స్థాయి కంటే అత్యున్నత స్థాయిలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఉంటుందనీ కేంద్ర రైల్వేలు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల సహాయ మంత్రి రవణీత్ సింగ్ అన్నారు. శనివారం రోజు ఆయన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ను సందర్శించి, ప్రధాన పునరాభివృద్ధి పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని, ప్రస్తుతం ప్రధాన పునరాభివృద్ధి పనులు 27 శాతం పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ స్టేషన్ పునరాభివృద్ధి పనులను సుమారు రూ. 700 కోట్ల అంచనా వ్యయంతో 2026 నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని తెలియజేశారు. పునరాభివృద్ధి చేయబడిన స్టేషన్ లో ఆధునిక నిర్మాణం, ప్రపంచ స్థాయి ప్రయాణీకుల సౌకర్యాలు ఉంటాయని అన్నారు. మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం, భద్రతను నిర్ధారించడం, సంప్రదాయాన్ని ఆధునికతతో మేళవించడం ద్వారా స్టేషన్ ల చారిత్రక ప్రాముఖ్యతను పరిరక్షించడం, ప్రయాణీకుల అనుభవాలను మెరుగుపరచడంలో ప్రభుత్వ నిబద్ధతకు ఈ ప్రాజెక్ట్ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. పర్యావరణ హిత స్టేషన్‌గా మార్చే దిశలో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని, ఇంధనం, పొదుపుకై సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, నీటి కాలుష్యాన్ని తగ్గించేందుకు మురుగు నీటి శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. రాబోయే 50 ఏళ్లపాటు ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ అభివృద్ధి పనులు చేయబడుతుందని తెలియజేశారు. ఈ స్టేషన్‌లో విశాలమైన రూఫ్ ప్లాజా , ఫలహారశాలలు, వినోద సౌకర్యాలు, రిటైల్ దుకాణాలు ప్రధానంగా స్థానిక ఉత్పత్తులకు ప్రచారం కల్పిస్తాయని తెలియజేసారు. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద 119 రైల్వే స్టేషన్‌లను 5000 కోట్ల కంటే అధిక అంచనా వ్యయంతో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

హైదరాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్ల అభివృద్ధికి ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయి. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ జంటనగర ప్రాంతంలోని నాలుగు ప్రధాన రైల్వే టెర్మినల్స్‌లో చెప్పుకోదగ్గ మార్పులు రానున్నాయని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సికింద్రాబాద్, చర్లపల్లి అభివృద్ధి పనులతో పాటుగా హైదరాబాద్, కాచిగూడ రైల్వేస్టేషన్ల అభివృద్ధికి ప్రతిపాదనలు తుది దశలో ఉన్నాయని తెలిపారు. రైల్వే ప్రయత్నాలను సానుకూలంగా చిత్రీకరించడంలో మరియు అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు నిరంతరం సమాచారం అందించడంలో మీడియా అందిస్తున్న సహకారాన్ని ఆయన ప్రశంసించారు.

అనంతరం రైల్వే సహాయ మంత్రి రవనీత్ సింగ్ సికింద్రాబాద్ లోని రైల్ నిలయం లోని జనరల్ మేనేజర్ కాన్ఫరెన్స్ హాల్ లో దక్షిణ మధ్య రైల్వే పనితీరును సమీక్షించారు. రైలు కార్యకలాపాల భద్రత, ప్రయాణీకుల సౌకర్యాలు, నూతన రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్ , విద్యుదీకరణ, రోడ్ ఓవర్ బ్రిడ్జిలు/రోడ్ అండర్ బ్రిడ్జిల నిర్మాణం, స్టేషన్ మౌలిక సదుపాయాల కల్పన కై జోనల్ అధికారుల కృషిని అభినందించారు. ఈ సమీక్ష సమావేశంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, నిర్మాణ విభాగం చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నీరజ్ అగర్వాల్,సికింద్రాబాద్ , హైదరాబాద్, గుంతకల్ డివిజనల్ రైల్వే మేనేజర్లు ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయి పంపిణీ చేస్తున్న వ్యక్తి అరెస్టు..

**2.190 కిలోల గంజాయి స్వాధీనం: ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఓంకార్**



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- మారకద్రవ్యాలు, గంజాయి లాంటి మత్తు పదార్థాలను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఓంకార్ అన్నారు. డిపి ఈ ఓ మల్కాజిగిరి సూచనల మేరకు ఏఈఎస్ మల్కాజిగిరి పర్యవేక్షణలో శనివారం రోజు సాయంత్రం ఎస్ హెచ్ ఓ ఉప్పల్ సిబ్బందితో కలిసి సీలేరు, ఆంధ్రప్రదేశ్ బార్డర్‌లో నుంచి అక్రమంగా తీసుక వచ్చి హైదారాబాద్‌లో ఉప్పల్ పారిశ్రామిక ప్రాంతం ఉప్పల్ లో అమ్మకానికి తీసుక వస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సిఐ ఓంకార్ పంపిన లేఖలో పేర్కొన్నారు. గంజాయి అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు గోదావరిఖని, పెద్దపల్లి జిల్లాకు చెందిన గుండేటి మహర్షి , పెద్దపల్లి జిల్లా గోదావరిఖని నుంచి (2.190) కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అతని పై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. అనంతరం నిందితుడిని విచారణ చేయగా అతను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం,సిలేరు నుండి కిలోకు 3000/- చొప్పున ఎండు గంజాయిని కొనుగోలు చేసినట్లు అంగీకరించినట్లు నిందితుడు తెలిపినట్లు సిఐ చెప్పారు. గంజాయిని చిన్న ప్యాకెట్లుగా చేసి అవసరమైన వారికి విక్రయించి నిందితుడు లాభం పొందుతున్నారన్నారు. ఈ గంజాయి విలువ దాదాపు రూ. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) వరకు ఉంటుందని,మత్తు పదార్థాలు,మారక ద్రవ్యాలు పంపిణీ చేయడం చట్టారిత్యా నేరమని ఎక్సైజ్ సీఐ ఓంకార్ వివరించారు.ఈ కేసులో పాల్గొన్న అధికారులు ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు,పి. నరేష్ రెడ్డి,ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఉప్పల్ నల్లచెరువు అభివృద్ధికి కదిలి వచ్చిన అధికారులు

**ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి**

**జోనల్ కమిషనర్‌తో కలిసి చెరువును పరిశీలించిన కార్పొరేటర్ మందముల రజితాపరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నల్ల చెరువు అభివృద్ధి, పరిరక్షణకు జిహెచ్ఎంసి అధికారంలో కదిలి వచ్చారు. శుక్రవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి గ్రేటర్ కమిషనర్ ఆమ్రపాలి ని కలిసి నల్లచెరువు అభివృద్ధి, పరిరక్షణకు నిధులు కేటాయించాలని కోరిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కుమార్ గారు ఉప్పల్లోని నల్లచెరువును కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు.నల్ల చెరువులో అభివృద్ధి పనులతో పాటు పరిరక్షణ చర్యలకు చేపట్టాల్సిన పనులను వాటికి సంబంధించిన నిధులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ,హేఛ్ఎండిఏ ఈఈ హరి కృష్ణ,ఈ ఈ ప్రాజెక్ట్స్ రోహిణి,డిఈ ప్రాజెక్ట్స్ రవీందర్ ,స్కయ్ వాక్ గ్రీనరీ ప్రాజెక్ట్ ఆఫీసర్ అఫ్రోజ్,ఈఈ హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ నర్సింగ్ రావు,డిఈ ర్.ఎన్ .బి.సరిత,డిప్యూటీ కమీషనర్ ఆంజనేయులు, ఎ ఎం హెచ్ ఓ మైత్రేయి ,ఈఈ నాగేందర్,బాకారం లక్ష్మణ్,సల్ల ప్రభాకర్ రెడ్డి,పాలడుగు లక్ష్మణ్ ,అలుగుల అనిల్ కుమార్,ఆల్వాల్ భాస్కర్,రాఘవేందర్,హనుమంత్,ప్రశాంత్ రెడ్డి,బజార్ నవీన్ గౌడ్,పీరంభి,తదితరులు పాల్గొన్నారు.



## గోకుల్ ప్లాట్స్ కాలనీలో సందయ పార్కును అభివృద్ధి చేస్తాం

**ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**

శేరిలింగంపల్లి, ఆగష్టు 24(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీలో సందయ్య యాదవ్ పార్క్ ను అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు మాట్లాడుతూ పార్క్ ను అభివృద్ధి చేయాలని, మౌలిక వసతులు కల్పించాలని, పార్క్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సందయ్య యాదవ్ పార్క్ ను అభివృద్ధి చేస్తామని, పార్క్ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి సంరక్షిస్తామని, పార్కు ను అన్ని హంగులతో సుందర శోభిత వనంగా తీర్చిదిద్దుతామని , వాకింగ్ చేసుకోవడానికి వచ్చే ప్రజలకు, వృద్ధులకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కలిపిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. వాకింగ్ ట్రాక్ ను, పార్క్ ను అన్ని హంగులతో సకల సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకుల్ ప్లాట్స్ కాలనీ వాసులు సిహెచ్. సాంబయ్య, గుండా ప్రభాకర్, చంద్రప్రకాశ్ రెడ్డి, దేవ నాయక్, హరి, నిరంజన్, బాలరాజ్, రామకృష్ణ, మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాత ఆలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**ఆలయ వ్యవస్థాపకులు బండి రమేష్**

శేరిలింగంపల్లి, ఆగష్టు 24(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని చౌరస్తా జాతీయ రహదారిపై వెలసిన శ్రీ హేమ దుర్గా మాత ఆలయం 24వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఆలయ వ్యవస్థాపకులు బండి రమేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కుటుంబ సమేతంగా అమ్మవారికి అభిషేకం కుంకుమార్చన చండీ హెూమం నిర్వహించారు. ఆదివారం కూడా గణపతి పూజ కలశ స్థాపన అమ్మవారికి విశేష పూజలు నైవేద్యం హారతి అర్చనలు ఉంటాయని రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు.



## పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నిక

జూబ్లీహిల్స్ 24 ఆగస్టు (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ పాస్టర్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక గవర్నమెంట్ ద్వారా రిజిస్ట్రేషన్ పొందిన సంస్థ. ఫౌండర్ గా రేవ. టి. కృపా సన్నిధి . ప్రెసిడెంట్ గా రెవ. కె. ఎమ్. ఆంధ్రూపాల్ వైస్ ప్రెసిడెంట్ గా రెవ.పి.మోజస్ .రెవ. డి. ప్రభాకర్ .రెవ. ఎన్. శ్రీనివాస్ .రెవ. డి. నెహెమ్యా రాజు .రెవ. సిహెచ్ పరంజ్యోతి . జనరల్ సెక్రెటరీ రెవ. బి. స్వామి దాస్ . ట్రెజరర్ రెవ. ఎన్. సత్యానందం . జాయింట్ సెక్రెటరీ వినోద్ కుమార్ . వి ఆశీర్వాదం. టి చంద్రయ్య సామెల్ . ఈ యొక్క ఫెలోషిప్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఏడు డివిజన్ నుండి ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క నూతన కమిటీ మూడు సంవత్సరాలు పని చేస్తుంది. ప్రతి సంఘానికి సేవకొనికి అందుబాటులో ఉంటూ అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తుంది. ప్రభుత్వం నుండే వచ్చే మేలులను కూడా సేవకులకు వాళ్ళ పిల్లలకు విశ్వాసులకు అందేటట్లుగా సహకరిస్తుంది. దేశం కోసం ప్రజల కోసం అధికారుల కోసం నిత్యం ప్రార్థిస్తుంది.




## వ్యాపారులకు తాత్కాలిక గణేష్ స్టాల్స్ గురించి ట్రాఫిక్ ఏసిపి హరి ప్రసాద్ కు వినతిపత్రం

పంజాగుట్ట 24 ఆగస్టు( వాయిస్ టుడే) ఏఐఎంఐఎం పార్టీ అధ్యక్షుడు ఎంపీ హైదరాబాద్ బారిస్టర్ అసదుద్దీన్ ఒవైసీ సూచన మేరకు., ఏసిపి ట్రాఫిక్ హరిప్రసాద్ను వినతి పత్రం అందించిన .. ఎర్రగడ్డ డివిజన్ ఎంఐఎం కో కార్పొరేటర్ మొహమ్మద్ అజర్ ఎర్రగడ్డ మెయిన్ రోడ్ వద్ద వీధి వ్యాపారుల తాత్కాలిక గణేష్ స్టాల్స్ గురించి పంజాగుట్ట (ట్రాఫిక్) అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ కె హరి ప్రసాద్ సర్‌తో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహమ్మద్ , రోహిత్ బిహెచ్, రాజేష్ బిహెచ్, సంజు బిహెచ్, వెంకటేష్ బిహెచ్, టింకు, అర్జుమ్, సుషీ , ముంతాజ్, మొదలైన వారితో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లోకి మహిళలు ప్రవేశించాలి

**వి సి కె రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలకర శ్రీనివాస్**

**రిజర్వేషన్లు లో బీసీ మహిళ కోట ఇవ్వాలి:రచయిత్రి దాసోజు లలిత**




సికింద్రాబాద్, ఆగస్టు 24 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశాన్ని పాలించేందుకు మహిళలు రాజకీయాల్లోకి ప్రవేశించాలని విముక్త చిరుతల కచ్చి (వి సి కె) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్ కోరారు. మహిళలకు ఈ దేశాన్ని పాలించే అవకాశం ఇస్తే పేదరికం అసమానతలు తొలగిపోతాయన్నారు.శనివారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎరుక సాహిత్య సాంస్కృతిక సామాజిక వేదిక ఆధ్వర్యంలో మహిళా రాజకీయ రిజర్వేషన్లు బిసి మహిళా కోటా అనే అంశంపై రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సందర్భంగా రచయిత్రి దాసోజు లలిత మాట్లాడుతూ రిజర్వేషన్లలో బిసి మహిళలకు రాజకీయ కోటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2029 లో జరగబోయే ఎన్నికలలో మహిళా రిజర్వేషన్లను అమలు చేయబోతుందని, అందులో బిసి మహిళా కోటాను అమలు చేయాలని కోరారు. మహిళలకు తన సంఘీభావాన్ని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి ప్రకటించారు. ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి రజిత మాట్లాడుతూ పురుషుల ఆధిపత్యం అన్నిచోట్లా కొనసాగుతుందని, మహిళలను రాజకీయాలలోకి ప్రోత్సహించాలని కోరారు. మహారాష్ట్ర నేత వాసంతి మాట్లాడుతూ శివాజీ మహారాజు జీవితంలో మహిళలు కీలక పాత్ర పోషించారని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని ఆల్ ఇండియా ఒబిసి జాక్ ఉపాధ్యక్షురాలు వనజక్క రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.మహిళా రాజకీయ రిజర్వేషన్లు - బిసి మహిళా కోటాపై సదస్సులో పలు తీర్మానాలను ఆమోదించుకున్నారు. ఈ సదస్సులో మంగ, తరంగిణి, దుర్గారాణి, జి రేణుక, కృష్ణవేణి, పావని, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులందరూ నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచు కోవాలి

**ఆడపిల్లలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కలిగి ఉండాలి**

**వ్యక్తిత్వ వికాస శిక్షకురాలు రీటా**




ఆగస్టు 24 సికింద్రాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రతి వ్యక్తి జీవితంలో అభివృద్ధి చెందాలంటే ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, విద్యార్థులందరూ నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచు కొని, ఆ లక్ష్యం వైపు గా పని చేస్తే జీవితంలో ఉత్తమం గా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని వ్యక్తిత్వ వికాస శిక్షకురాలు మేడం రీటా అన్నారు. శ్రీ చైతన్య పాఠశాల సుచిత్ర బ్రాంచ్ లో మెమోరీ %డ% మోటివేషన్ కార్యక్రమం లో వ్యక్తిత్వ వికాస శిక్షకురాలు, గురువు మేడం రీటా పాల్గొని విద్యార్థులను మోటివేట్ చేశారు. విజయవంతమైన వ్యక్తులు తమ యొక్క లక్ష్యాన్ని ముందుగానే నిర్ణయించుకుంటారని, జీవనశైలిలో పెద్దవారితో మర్యాదగా ఉంటూ, తల్లిదండ్రులు చెప్పింది వింటూ, గొప్ప గొప్ప వ్యక్తులను మార్గదర్శకులుగా తీసుకుంటూ,విజయవంతమైన కథలు చదువుతూ మంచి మార్గంలో నడవాలని, ఆడపిల్లలు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పైన అవగాహన కలిగి ఉండాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ డెవలప్ చేసుకోవాలని, ఇలాంటి ఎన్నో మంచి మంచి విషయాలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి జోన్ ఏజీఎం రమణా రావు,ఆర్ ఐ చక్రి, కోఆర్డినేటర్స్ జైపాల్ రెడ్డి, సీతారాం రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్, డీన్ వెంకట్, సి అండ్ ఐకాన్ ఇంచార్జ్ విజయ్, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈ డబ్ల్యూ ఏస్ రిజర్వేషన్లపై అసత్య వార్తలు ప్రచారం చేస్తున్న క్యూ న్యూస్

## కులాల మధ్య చిచ్చు పెట్టడానికి విషం చిమ్ముతున్న తీన్మార్ ఎమ్మెల్సీ పదవి రద్దు చేయాలి

కరీంనగర్ ఆగస్టు 24(వాయిస్ టుడే)రాజ్యాంగబద్ధ పదవిలో ఉండి, రాజకీయ లబ్ధి కోసం, క్యూ న్యూస్ను అడ్డుపెట్టుకొని ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్లపై అసత్య ప్రచారాలతో, కులాల మధ్య చిచ్చు పెడుతున్న తీన్మార్ మల్లన్న శాసన మండలి సభ్యత్వాన్ని రద్దు చేయాలని రెడ్డి సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం కరీంనగర్ లో రెడ్డి సంఘాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధ పదవిలో కొనసాగుతున్న శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న తన క్యూ న్యూస్ ఛానల్ ద్వారా 2019లో కేంద్ర ప్రభుత్వం అగ్రవర్ణ పేదలకు విద్యా ఉద్యోగాలలో 10% రిజర్వేషన్లు కల్పించడానికి పార్లమెంటులో రాజ్యాంగ సవరణ ద్వారా ఆమోదించి అమలు చేస్తున్న రిజర్వేషన్లపై అగ్రవర్ణ పేదలకు నష్టం కలిగించే విధంగా, వాస్తవాలకు విరుద్ధంగా తనకు తెలిసిన కులాల జనాభా కాకి లెక్కలు చెబుతూ, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై వాస్తవాలను వక్రీకరిస్తూ విషం చిమ్ముతూ కులాల మధ్య చిచ్చు పెడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై



చట్టపరమైన చర్యలు తీసుకొని శాసనమండలి సభ్యత్వ పదవిని రద్దు చేయాలని, అప్పటివరకు ఆందోళన కొనసాగిస్తామని సంధి తిరుపతిరెడ్డి హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా బ్రాహ్మణ వెల్మ రెడ్డి కమ్మ వైశ్య క్షత్రియ ముస్లింలతో పాటు దాదాపు 20 శాతం వరకు అగ్రవర్ణ కులాలు జనాభా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. కానీ దీనికి విరుద్ధంగా కేవలం 6.8% మాత్రమే ఓసి జనాభా ఉన్నట్లు తన యూనిస్ ద్వారా తప్పుడు లెక్కలు చెబుతూ ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్లపై తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నాడు. 50 ఎకరాలు ఉన్నవాళ్లకి ఈ డబ్ల్యూ ఏస్ సర్టిఫికెట్ ఇస్తున్నట్లు అసత్యాలు మాట్లాడుతున్న తీన్మార్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అనేవి ఐదు ఎకరాలలోపు భూములు ఉన్న వాళ్ళ కోసమే తప్ప, నువ్వు చెప్పినట్లు 50 ఎకరాల ఆస్వాములకు కాదన్న కనీస జ్ఞానం లేకుండా మాట్లాడడం అతని అవివేకానికి నిదర్శనం అన్నారు. ఏడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్లు అనేవి కేవలం పేద రెడ్లకు మాత్రమే కాదని ముస్లింలతో పాటు బ్రాహ్మణ వైశ్య వెలమ కమ్మ క్షత్రియ కులాల్లోని పేదలకు వర్తించడానికి పార్లమెంటులో ప్రత్యేక రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన రిజర్వేషన్లనే విషయాన్ని మరచి కులాల మధ్య చిచ్చు పెట్టడానికి రాజకీయ లబ్ది పొందాలని దురుద్దేశంతో తీన్మార్ మల్లన్న మాట్లాడడం పై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం ఉందని రెడ్డి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేకులపల్లీ రవీందర్ రెడ్డి, రెడ్డి జేఏసీ ఉత్తర తెలంగాణ కన్వీనర్ పెంద్యాల రాంరెడ్డి, నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి, జున్నతుల రాజిరెడ్డి, కాంతల సత్యనారాయణ రెడ్డి, కోస్నా వేణుగోపాల్ రెడ్డి తదిరులు ఉన్నారు.



## ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలు నిరుపేద ప్రజలకు వరం లాంటిది

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– నిరుపేద కుటుంబీకులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ లాంటి పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాత్ర ఎంతో ఘనమైన, ఇది పేద ప్రజలకు వరము లాంటిదని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శనివారం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రజా సంక్షేమ పథకాలు ప్రతి నిరుపేద బిడ్డకు అందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు ఎలామినేటి కృష్ణ రెడ్డి,ననం కృష్ణ, తంగేళ్లపల్లి రవి కుమార్, మజర్, అవైస్ చిస్తీ,లాయక్ ఆహేమాద్,కూర వెంకటేష్ తదితరులు పాల్గున్నారు.



## పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు వరం లాంటివి

### ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):– పేద ప్రజల కష్టాలను గుర్తించుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లాంటి పథకాలు పేద ప్రజలకు అందజేయడం గణనీయమని, ఇలాంటి పథకాలు పేదలకు వరము లాంటిదని ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. ఈ సందర్భంగా నిరుపేద ప్రజలకు శనివారం షాధిముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో షాధిముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 27 మంది లబ్ధిదారులకు,షాధి ముబారక్ చెక్కులను,96మందికీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



## బ్లూబెల్స్ పాఠశాలలో అట్టహాసంగా కృష్ణాష్టమి వేడుకలు

కరీంనగర్ 24(వాయిస్ టుడే)కరీంనగర్ లోని బ్లూబెల్స్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా బంతిపూలు మామిడి తోరనాలతో కట్టి అందంగా అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనోహర్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీకృష్ణుని లీలలు లోక కళ్యాణం కోసం శ్రీకృష్ణుడు చేసిన ధర్మ కర్యాలను అతని జీవిత చరిత్రను వివరించారు. చిన్నారులందరూ చిన్ని కృష్ణుల గోపిక వేషధారణలో వచ్చి అందర్నీ అలరించారు. కొంతమంది చిన్నారులు చేసిన నృత్యాలను పాటలను అందరినీ ఆకట్టుకున్నాయి. చివరి ఘట్టంగా ఉట్టిని కొట్టే కార్యక్రమంలో చిందే కృష్ణులు పోటీపడ్డారు. ఉట్టి పగలు కొట్టి విజేతగా నిలచిన చిన్ని కృష్ణునికి ప్రిన్సిపల్ చాక్లెట్ మాల వేసి ఆ బహుమాతి ఆ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ బాలికల పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి సంబరాలు

కరీంనగర్ ఆగస్టు 24(వాయిస్ టుడే)అల్ఫోర్స్ ఇ–టెక్నో బాలికల పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. బాలికలు కృష్ణుడు మరియు గోపిక వేషధారణలు ధరించి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడంతో పాఠశాల ప్రాంగణమంతా పండుగ శోభను సంతరించుకుంది. ఇందులో భాగంగానే విద్యార్థులు శ్రీ కృష్ణుడి జన్మవృత్తాంతం, గోవర్ధన గిరి, కాలీయ మర్ధనం, శ్రీకృష్ణ లీలలను నాటక రూపంలో ప్రదర్శించటం మరెంతో ఆకర్శించింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల చైర్మన్ డా. వి నరేందర్ రెడ్డి పాఠశాల ప్రాంగణం లో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాల్గొని ఎంతో ఆనందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆచార వ్యవహారాలను సాంప్రదాయలను తెలియచేస్తాయని, చదువుతో పాటు ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనాలని విద్యార్థులకు సందేశమిచ్చారు. ఈ కారక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో పండ్లు, బ్రెడ్ ప్రధానం




కరీంనగర్ ఆగస్టు 24(వాయిస్ టుడే)లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ ఆధ్వర్యంలో ఇంజనీర్ కోల అన్నారెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో 190 గర్భిణి స్త్రీలకు మరియు డెలివరీ అయిన స్త్రీలకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎం నవీనా, లయన్ చింతల కిషన్ పటేల్, జోన్ చైర్ పర్సన్ ఇంజనీర్ కోల అన్నారెడ్డి, బట్టు రాజేందర్ క్లబ్ సెక్రెటరీ, ఆస్పత్రి డాక్టర్ హరికృష్ణ రెడ్డి, డాక్టర్ ఎం గంగాధర్, స్టాప్ నర్స్ సుజాత, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## ఇల్లంతకుంట మండలంలోని పలు పాఠశాలల ల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ఇల్లంతకుంట: మండలంలోని పలు పాఠశాలల ల్లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాలల ఆవరణలో శనివారం జరిగిన కార్యక్రమంలో గోపికలు. కృష్ణుడి వేషదారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వాణినికేతన్ పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రాత్మకమైన శ్రీకృష్ణుని గురించి తెలుసుకోవడంతో పాటు విద్యార్థులలో భక్తిభావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో పాఠశాలలో కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమల్లో ప్రధానోపాధ్యాయులు రాణి, శ్రీనిధి పాటు ఉపాధ్యాయులు తుముకుంట నరేందర్ రెడ్డి,శ్రీనివాస్, సంతోష్, రాజు, తిరుపతి, రమేష్, రాజు, శోభ, కళ్యాణి, ఉష, రేఖ, లావణ్య, సునంద,స్వాతి, మహాలక్ష్మి, సురేష్, ఆనంద్,సంజీవ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర జలాశయం నుండి దిగువకు నీటి విడుదల



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 24: రాజా రాజేశ్వర జలాశయం నుండి లోయార్ మనేర్ డ్యాం కు 2110క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.జలాశయం లో ప్రస్తుతం 18.26 టీ ఏం సి ల నీరు ఉండగా శ్రీ రాజ రాజేశ్వర జలాశయం కు గాయత్రి పంప్ హౌజ్ నుండి 6300 క్యూసెక్కుల నీరు వస్తుండగా దిగువ జలాశయం అయిన లోయర్ మానేర్ డ్యాం కు ఒక మీటరు మేర ఒక గేట్ ఎత్తి 2110 క్యూసెక్కుల నీటిని ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు వదిలినట్లు తెలిపారు.



## యదగిరిగుట్టలో నూతన రెస్టారెంట్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదగిరిగుట్టలో పట్టణంలో ఫ్లేవర్స్ ఇన్ రెస్టారెంట్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు. యాదగిరిగుట్ట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫ్లేవర్స్ ఇన్ రెస్టారెంట్ ని శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఘనంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. నాణ్యమైన ఆహారాన్ని పట్టణ భక్తులకు అందించాలని కోరుతూ రెస్టారెంట్ యాజమాన్యనికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మండల,పట్టణ, కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి మృతదేహానికి నివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామానికి చెందిన బత్తి వెంకట నరసింహారెడ్డి రోడ్డు ప్రమాదం లో మృతిచెందగా శనివారం రోజు బోడుప్పల్ లోని నరసింహారెడ్డి స్వగృహంలో అతని మృతదేహానికి సందర్శించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు.మధ్యప్రదేశ్ లోని భూపాల్ ట్రిపుల్ ఐటీ లో కొడుక్కి సీటు రావడంతో కాలేజీలో జాయిన్ చేసి తిరిగి వస్తుండగా బస్ యాక్సిడెంట్లు జరిగిన ప్రమాదంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు బీర్ల ఐలయ్య, స్నేహితుడు నరసింహారెడ్డి మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అతడి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



# పేకాటరాయుల్లను పట్టుకున్న పట్టణ సిఐ వరగంటి రవి

జమ్మికుంట ఆగస్టు 24 (వాయిస్ టుడే):జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని శంబునిపల్లి గ్రామములో ఒక ఇంట్లో పేకాట అడుతున్నారని సమాచారం రాగ జమ్మికుంట పట్టణ సిఐ వరగంటి రవి తన సిబంధితో వెల్లి తనిఖీలు నిర్వహించగా శంబునిపల్లి గ్రామంలో ఎన్నిసార్లు పట్టుకున్నా గాని, స్టేషన్కు తరలించి కేసులు నమోదు చేసిన గాని మారని పేకాట రాయుల్లు ఇప్పటివరకు ఇదే ఊరిలో పలుమార్లు రైడింగ్ చేసినా తీరు మారలేదు. శనివారం రోజు పక్కా సమాచారం మేరకు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తన సిబ్బందితో తనిఖీలు నిర్వహించగా పేకాడుతూ పలువురు పట్టు పడ్డారు. శింతి రెడ్డి రమణారెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి వయస్సు 45 సంవత్సరాలు కులం రెడ్డి గ్రామం ఇప్పలపల్లి మండలం శంకరపట్నం, బొబ్బల సమ్మిరెడ్డి తండ్రి



ధర్మారెడ్డి వయస్సు 55 సంవత్సరాలు కులం రెడ్డి గ్రామము శ్రీరాముల పేట మండలము వీణవంక, గజ్జి శ్రీనివాస్ తండ్రి ఐలయ్య వయసు 52 సంవత్సరాలు కులము యాదవ్ గ్రామము ఆకిన పెల్లి మండలం మొగలపల్లి ప్రస్తుత నివాసము గణేష్ నగర్ జమ్మికుంట, బొల్లారం బాబురావు తండ్రి రాజారావు వయసు 55 సంవత్సరాలు కులం ఎస్సీ మాదిగ బండకుసవాడ హుజురాబాద్, ఉమ్మ గోని రమేష్ తండ్రి మొగిలి వయసు 41 సంవత్సరాలు కులం గౌడ్ గ్రామం మండలం ఇల్లంతకుంట, రేణిగుంట్ల విజయ్ తండ్రి చిన్న లచ్చయ్య వయసు 34 సంవత్సరాలు కులం మాదిగ గ్రామం సిరిసేడు మండలం ఇల్లంతకుంట, పడాల అరవింద్ తండ్రి సదయ్య వయసు 20 సంవత్సరాలు కులం గౌడ్ గ్రామం పోలంపల్లి మండలము తిమ్మాపూర్ జిల్లా కరీంనగర్ .మాదిరెడ్డి వెంకటరెడ్డి R/o శంబూనిపల్లి అను వారిని పట్టుకొని వారి నుండీ 16310/–రూపాయలు సీజ్ చేసి కేసు నమోదు చేశారు.



## తక్కల్లపల్లిలో 46.5 లక్షలతో పాఠశాల గదులు

### ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

పెద్దపల్లి జిల్లా: ఆగస్టు 24. (వాయిస్ టుడే) గోదావరిఖని పెద్దపెల్లి జిల్లా రామగుండం నియోజకవర్గం పాలకుర్తి మండలం తక్కలపల్లి గ్రామం లో జిల్లా పరిషత్ పాఠశాల లో 46.5 లక్షలతో ఎస్ ఎస్ ఏ ఎద్యుకేషనల్ నిధుల నుండి నిర్మించిన పాఠశాల గదులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ . ప్రైవేట్ పాఠశాల దీటుగా ప్రభుత్వ పాఠశాలలు రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్ ఠాగూర్. పాలకుర్తి. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. శనివారం పాలకుర్తి మండలం తక్కలపల్లి లోని జిల్లా పరిషత్ పాఠశాల లో 46.5 లక్షలతో ఎస్ ఎస్ ఏ ఎద్యుకేషనల్ నిధుల నుండి నిర్మించిన పాఠశాల గదులను ఠాకూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , ఉపాధ్యాయులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అధ్యక్షులు వివిధ విభాగాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయిని పల్లి, ఆగస్టు 24, బోయిన్ పల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా విద్యార్థులు లతో ఉట్టి కొట్టించడంతో పాటు విద్యార్థులకు శ్రీకృష్ణుని జీవిత చరిత్ర పై ఉపన్యాస పోటీలు నిర్వహించారు. అనంతరం హెచ్ఎం బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులను అన్ని రంగాలలో చైతన్యపరచడంలో భాగంగానే ముందస్తుగా వివిధ పండుగలపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.



## గ్రామ పోచమ్మ ఆలయంలో జీర్ణోద్ధరణ పూజలు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 24: బోయినపల్లి మండలం తడగొండ గ్రామ పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి శనివారం ఆలయంలో జీర్ణోద్ధరణ పూజలు వేద పండితులు సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుల సంఘ నాయకులు యువకులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.

## రైతులు రుణమాఫీ పై ఆందోళన వద్దు

### కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 24: బోయిన్పల్లి మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు గుడి రాజశేఖర్ రెడ్డి శనివారం మీడియాతో మాట్లాడుతూ రుణమాఫీపై బిఆర్ఎస్ , బిజెపి పార్టీ లు చేస్తున్నటువంటి అసత్య ప్రచారాలను రైతులు నమ్మొద్దని రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఇప్పటికే రెండు లక్షల వరకు రుణాలు మాఫీ చేయడం జరిగింది కొందరికి సాంకేతికపరమైనటువంటి ఇబ్బందులు ఉన్న వారికి మినహాయించి రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రుణగ్రస్తులందరికి మాఫీ చేయడం జరిగిందని .నాలుగో విడతలో భాగంగా 2 లక్షల పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా రెండు లక్షల వరకు రుణం మాపి చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల అమలు కోసం చిత్తశుద్ధితో ఉందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ,ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు అందిస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కష్టకాలంలో కూడా రుణమాఫీ అమలు చేయగలిగిందన్నారు. రైతు రుణమాఫీ ప్రతిపక్షాలు చేస్తున్న అసత్యపు ప్రచారాలు నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన సూచించారు. రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని సంబంధిత వ్యవసాయ అధికారుల దగ్గరకు వెళ్లి పత్రాలను ఇస్తే వారు పరిశీలించిన తర్వాత రుణమాఫీ అవుతుందని కిసాన్ సెల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి అన్నారు.



# ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులు**

**ఉట్టికొట్టే కార్యక్రమాన్ని అత్యంత సంబరాల మధ్య జరుపుకున్న చిన్నారులు**



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి ఆగస్టు 24: శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ లో శనివారం ఘనంగా జరుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక, రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. పిల్లన గ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చిన్నారి కృష్ణులు అత్యంత సంబరాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బిల్ల ఆనందం, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బిల్లచంద్రమౌళి, కృష్ణ హరి, స్వర్గం రాంప్రసాద్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వికాస్ ఉన్నత పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

కరీంనగర్ ఆగస్టు 24(వాయిస్ టుడే)కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ (బావుపేట) లోని వికాస్ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుని వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టి ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపధ్యాయులు రాచమల్ల శారద - శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

## పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు



తొర్రూరు, ఆగస్ట్ 24 వాయిస్ టుడే : తొర్రూరు మండలంపోలేపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తుగా శ్రీకృష్ణ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలు రాధ మరియు కృష్ణుని వేషధారణలో అలరించారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో ఉట్టి కొట్టే పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విమలాదేవి, సహ ఉపాధ్యాయులు స్వాతి, బీమాతో పాటుగా తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాకతీయ విద్యాసంస్థల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




జమ్మికుంట ఆగస్టు 24 (వాయిస్ టుడే): మున్సిపల్ పరిధిలోని కాకతీయ స్కూల్లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం రోజున శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని కాకతీయ స్కూల్స్ స్టేట్, సి బి ఎస్ సి లలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా చేయడం జరిగింది. కాకతీయ విద్యాసంస్థలు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పండుగల సంస్కృతిని ప్రతిబింబిస్తూ, కృష్ణాష్టమి జన్మదినాన్ని పురస్కరించుకొని ముందస్తు శ్రీకృష్ణుని జన్మదిన వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యతిథిగా కాకతీయ ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థల చైర్మన్ సుధాకర్ రావు హాజరయ్యారు. చిన్నారులు అందరూ బాల కృష్ణుడు, గోపికల వేష ధారణతో తమ ముద్దు ముద్దు మాటలతో చూపరులను ఆకర్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో, ఆటపాటలతో అలరించారు. శ్రీకృష్ణుని జన్మదిన వేడుకలు దశావతారాల ప్రదర్శన కన్నులకు కట్టినట్లు చూపించారు, రాధాకృష్ణులుగా చిన్నారులు సందడి చేశారు. భగవద్గీతా పఠనం చేయించారు. పండుగ సంప్రదాయంలో భాగంగా కోలాటం ఆడి ఉత్సాహ భరితంగా ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాకతీయ ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థల చైర్మన్ సుధాకర్ రావు మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాలు, పండుగ విశిష్టతల గురించి తెలియచెప్పాల్సిన అవసరం ఉందని ఎప్పుడు ధర్మానికి హాని కలుగుతుందో అప్పుడు ఆ ధర్మాన్ని పునరుద్ధరించటానికి నన్ను నేను సృష్టించుకుంటానని శ్రీకృష్ణుడు అర్జునిడికి తెలిపాడని అన్నారు. చిన్నారులు చిన్ని కృష్ణుడు గోపికల వేషాలతో అలంకరించుకొని వారు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యాసంస్థల కరస్పాండెంట్ , ప్రిన్సిపాల్ లు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# 355 పడకల హాస్పటల్ భవనం జులై నాటికి పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోరిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



పెద్దపల్లి జిల్లా: ఆగస్టు 24. (వాయిస్ టుడే )గోదావరిఖని: ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ కు అధిక ప్రాధాన్యత.. రోగులకు అందించే వైద్య సేవల నాణ్యతను పెంపొందించాలి. వైద్య కళాశాలలో ర్యాగింగ్ జరగకుండా పకడ్బందీ చర్యలు 355 పడకల ఆసుపత్రి భవన నిర్మాణం వచ్చే జూలై నాటికి పూర్తి చేయాలి. రామగుండం జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రామగుండం జనరల్ ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ లతో కలిసి పాల్గొన్నారు.

రామగుండం వైద్య కళాశాల ఏర్పాటు, జనరల్ ఆసుపత్రి ద్వారా ప్రజలకు అందిస్తున్న వివిధ స్పెషాలిటీ వైద్య సేవలు, ప్రస్తుత ఆసుపత్రికి ఉన్న అవసరాలు మొదలగు అంశాలను జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమ బిందూ సింగ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, ఆసుపత్రుల్లో రోగులకు అందించే నాణ్యమైన వైద్యంతో పాటు వారితో సిబ్బంది ప్రవర్తన తీరు కూడా ముఖ్యమని అన్నారు. పారిశుధ్య అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, దానికి అనుగుణంగా ఆసుపత్రికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ రామగుండం జనరల్ ఆసుపత్రి సందర్శించారు. ఆపరేషన్ థియేటర్ రీనోవేషన్ , లేబర్ రూమ్ విస్తరణ, పేమెంట్ రూం ల విస్తరణ పనులను పరిశీలించిన కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ప్రజాప్రతినిధులు సంబంధిత వైద్య అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి జనరల్ ఆసుపత్రిలో అవసరమైన మౌలిక వసతుల కల్పన, లాజిస్టిక్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆసుపత్రి ద్వారా ప్రజలకు వైద్య సేవలు మరింత మెరుగ్గా అందే దిశగా వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణ చాలా వరకు మెరుగు కావాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య కాంట్రాక్టర్ ను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన మేర పారిశుధ్య కార్మికులతో ఆసుపత్రి పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పారిశుద్ధ్యంలో గణనీయమైన మార్పు రాని పక్షంలో అవసరమైతే కాంట్రాక్టర్ ను కూడా రద్దు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఆసుపత్రికి వచ్చే రోగులతో కిందిస్థాయి సిబ్బంది ప్రవర్తించే తీరును నిరంతరం పర్యవేక్షించాలని, రోగులతో, వారి సహాయకులతో సిబ్బంది ఓపికతో ఉండే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాల పనితీరును ప్రతి వారం రివ్యూ చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ లకు ప్రత్యేక విధులను కేటాయించాలని కలెక్టర్ తెలిపారు. రామగుండం వైద్య కళాశాలలో ర్యాగింగ్ ఎట్టి పరిస్థితుల్లో జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రామగుండం మెడికల్ కళాశాలకు అనుసంధానంగా నిర్మిస్తున్న 355 పడకల ఆసుపత్రి నిర్మాణ భవనం సకాలంలో పూర్తి చేయాలని, వచ్చే జులై నాటికి ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనరల్ ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ దయాల్ సింగ్ ప్రజా ప్రతినిధులు సమంత వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధపు స్టార్ హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 24 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు మాట్లాడుతూ

హైదరాబాద్ సెక్రటేరియట్లో తెలంగాణ తల్లి విగ్రహం ఉన్నది దానిని తొలగించి వారి నాయకుడు రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెడతారు అని తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం మీద దెబ్బతీస్తున్నారు కాంగ్రెస్ వారు అని మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు మాట్లాడడం జరిగినది. తెలంగాణ తల్లి విగ్రహం కనుక సెక్రటేరియట్లో ఉంటే హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద నేను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా ముక్కు నేలకు రాస్తాను ఇలాంటి అబద్ధాల మాటలు మానుకోనీ నిజాలు మాట్లాడాలి అని ఆ దేవుడు వారికి అలాంటి జ్ఞానం కల్పించాలని కోరుకుంటున్నాము. నిన్న కొంతమంది బిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి కాంగ్రెస్ పార్టీ నాయకులను మీద బురదజల్లే మాటలు మాట్లాడడం జరిగినది.

టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ గా మార్చి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం మీద దెబ్బతీసిన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇది నిజం కాదా? హుస్నాబాద్ ప్రాంతానికి వచ్చి హుస్నాబాద్ ప్రాంతం నుండి నా ప్రచారం ప్రారంభం చేస్తే నేను విజయం సాధిస్తానని సెంటిమెంటుతో హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు అయింట్మెంట్ రాసిన నాయకుడు కేసీఆర్ ఎన్నో అబద్ధపు హామీలు ఇచ్చి హుస్నాబాద్ ప్రాంత ప్రజలను మరియు ఇక్కడి రైతాంగని నిండా ముంచిన నాయకుడు కేసీఆర్ కాదా? అబద్ధపు హామీలతో గద్దెనెక్కి ఇవాళ మీరు సుద్దపూసలు లెక్క మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు రైతు రుణమాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వం ఎనిమిది నెలల్లో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

బిఆర్ఎస్ ప్రభుత్వం ఓట్ల కోసం మాత్రమే లక్ష రూపాయల



రుణమాఫీ అని చెప్పి లక్ష రూపాయలు కూడా రుణమాఫీ చేయని ప్రభుత్వం అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవాళ వీళ్లు మాకు నీతులు చెబుతున్నారు రైతుల పక్షాన పోరాటం చేసే నాయకులు అని ప్రజలను మోసం చేసే మాటలు మాట్లాడుతున్నారు ఇది సరైన పద్ధతి కాదు. ఇంకొకటి మా నాయకుడు రేవంత్ రెడ్డి నీపార్టీలు మారిన నాయకుడు అని అన్నారు మరి మీ కేసీఆర్ ఏ పార్టీలో ఉండెను ఒకసారి మీరు ఆలోచన చేసుకోవాలి. మీ ప్రెస్ మీట్ లో ఉన్న నాయకుడు ఎన్ని పార్టీలు మారిండో ఒకసారి మీరు ఆలోచన చేసుకోవాలి ఆ నాయకుడే సతీష్ బాబు అనరాని మాటలు మాట్లాడి ఇవాళ సుద్దపూస లెక్క అభివృద్ధి ప్రదాత అని మాట్లాడడం విడ్డూరంగా ఉంది.

తెలంగాణ కోసం పోరాటం చేసిన నాయకులను మరిచి పార్టీ మారిన నాయకులకు పదవులను కట్టబెట్టిన నాయకులు మన హుస్నాబాద్ ప్రాంత నాయకులు ఇది నిజం కాదా ఒకసారి మీ గుండె మీద చేయి వేసుకొని చెప్పండి. మా మాజీ మంత్రి హరీష్ డెవలప్ చేసిండు అని అంటున్నారు మరి మీరు అంత డెవలప్మెంట్ చేసి ఉంటే మీ మంత్రిగాహుస్నాబాద్ కు వస్తున్నాడు అని అంటే కాంగ్రెస్ పార్టీ అయిన మమ్మల్ని అర్ధరాత్రి పోలీస్ స్టేషన్లో పెట్టిన ఘనత అప్పుడున్న మీ బిఆర్ఎస్ ప్రభుత్వంది. కానీ ఇవాళ ప్రజా ప్రభుత్వం మీరు రావచ్చు మా మంత్రి నీకలవచ్చు ఏదైనా సమస్యలు ఉంటే చెప్పొచ్చు మంత్రిగారు ప్రజల సమస్యల గురించి రాత్రి 11 12 గంటల వరకు కూడా అందుబాటులో ఉంటున్న నాయకుడు మా మంత్రి పున్నం ప్రభాకర్ కానీ ఎవరిని కలవడం లేదు అని మాట్లాడుతున్న మీకు దీని మీద ఎంత అవగాహన ఉందో తెలుస్తుంది. కరీంనగర్ నుండి వచ్చిన నాయకుడు పొన్నం ప్రభాకర్ అంటున్నారు. కానీ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు హనుమకొండ నుంచి వచ్చిన నాయకుడు కాదా మా నాయకుడు మంత్రి పొన్నం ప్రభాకర్ కిహుస్నాబాద్ లోనే కుటుంబంతో సహా ఓటు హక్కు ఉంది. కానీ మీ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు కుహుస్నాబాద్ నియోజకవర్గం లో ఓటు హక్కు ఉందా ఇప్పటివరకు కూడా ఓటు హక్కు లేదు మీ నాయకునికి హుస్నాబాద్ కాన్సెన్సీలో ఇది నిజం కాదా మా నాయకుడు పొన్నం ప్రభాకర్ ను ఈ ప్రాంతం ప్రజలు అక్కున చేర్చుకొని వారిని అసెంబ్లీకి పంపిస్తే మంత్రిగా తిరిగి వచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే దిశగా మా నాయకుడు పని చేస్తున్నాడు హుస్నాబాద్ అంటేనే పోన్నం ? పొన్నమంటేనే హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి అనే దిశగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న నాయకుడు మా పోన్నం ప్రభాకర్. మీరు ఓర్వలేక మా మంత్రి మీద అవక్కులు చివకులు మాట్లాడుతున్నారు. హుస్నాబాద్ ప్రాంత రైతుల పైన మొసలి కన్నీరు కారుస్తున్నారు రైతులను నిండా మోసం చేసిన ప్రభుత్వ మీది రైతుల గురించి మాట్లాడే హక్కు మీకు లేదు రైతు రుణమాఫీ ప్రతి రైతుకు రుణమాఫీ అయ్యేంతవరకు మా కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటది అని రైతాంగానికి ఒక భరోసా ఇస్తున్నాం



## అరవింద పబ్లిక్ స్కూలులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### ఆకట్టుకున్న రాధాకృష్ణుల వేషధారణలు

వరంగల్ ( వాయిస్ టుడే,) ఆగస్టు 24 ముకుందా ముకుందా. రారా.. కృష్ణయ్య రారా కృష్ణయ్య అంటూ రాధాకృష్ణుల వేషధారణలో వచ్చినటువంటి విద్యార్థులు చేసిన ఆటపాటలు అందరిని అలరించాయి.విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని ఆనందాన్ని నింపాయి. వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య హాజరై కృష్ణాష్టమి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను చిన్నప్పటి నుంచే విద్యార్థులలో కలిగేలా ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నట్లు తెలిపారు.పాఠశాల విద్యార్థులు ఎంతో గొప్పగా తమ రాధాకృష్ణుల వేషధారణలో వచ్చి ఉట్టి కొట్టి వేడుకలను ఎంతో వైభవంగా జరుపుకున్నారని అన్నారు. శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ముందుగానే తమ పాఠశాలలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

ఈ సందర్భంగా అందరికీ కృష్ణాష్టమి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు అశ్విని, నర్మద, యాస్మిన్, స్వప్న, రజిత, దివ్యశ్రీ, జహర, అఫ్రీన్, సిమ్రాన్, సుష్మిత, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మహిళలకు రక్షణ కల్పించాలి

### జూనియర్ డాక్టర్పై జరిగిన అత్యాచారం హత్యకు నిరసనగా ర్యాలీ

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 24: వరంగల్ సి పి ఐ ఎం ఎల్ పార్టీ ఆధ్వర్యంలో ఏనుమాముల మార్కెట్ నుండి బాలాజీ నగర్ జంక్షన్ వరకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హత్యచార ఘటన పై ర్యాలీ నిర్వహించి ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా అక్కెనపల్లి యాదగిరి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ అతి దారుణంగా ఒక మహిళ డాక్టరు పని చేస్తున్న హాస్పటల్లో ఉద్దేశపూర్వకంగా పక్కా ప్లాన్ తో అత్యాచారం చేసి హత్య చేయడం అతిపాసవిక చర్యగా ఖండిస్తున్నాం ఇంతటి దారుణానికి కారుకుడైన సంజయ్ రాయ్ అనే మానవ మృగాన్ని అతనికి సహకరించిన ఇతరులను వెంటనే గుర్తించి అతి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము దేశంలో రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలో అనునిత్యం మహిళల పైన దాడులు అత్యాచారాలు అత్యలు నిరంతరం జరుగుతున్నాయి వీటిని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం నుండి దోషుల గుర్తించి కఠినంగా శిక్షించాలని ఇట్లాంటి ఘటనలు మరెక్కడ ఒక్క మహిళ పైన కూడా జరగకుండా తగు రక్షణ కల్పించాలని యాదగిరి కోరారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రవిరాకుల ప్రసంగి సిలువేరు సుస్మిత జన్ను ప్రవీణ్ జన్ను చిట్టి కంది రవి ఎస్కే పాష పోలబోయిన శ్రీనివాస్ జనగాం నాగరాజు పట్టెం మొగిలి ఎలకంటి రాజలింగం కానుగంటి రాజు వినయ్ జన్ను అఖిల్ జన్ను అక్షయ్ ప్రేమలత ద్రవంతి బత్తుల ఉమా మనీలా అనిత జ్యోతి సంపత్ మాలతి ఆగయ్య గౌస్ పాషా కనక లక్ష్మి దేవేందర్ శంకరాచారి సదయ్య తదితరులు పాల్గొన్నారు

## బస్సు సర్వీసును పునఃరుద్దరించాలి



తొర్రూరు, ఆగస్ట్ 24 వాయిస్ టుడే :దంతాలపల్లి మండలం బొడ్లాడ గ్రామానికి తొర్రూరు డిపో నుంచి నడిపే ఆర్టీసీ బస్సు సర్వీసును పునఃరుద్దరించాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన జలగం కవిత శనివారం తొర్రూరు డిపో మేనేజర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో బొడ్లాడ గ్రామపంచాయతీ వరకు వచ్చి వెళ్లే ఆర్టీసీ బస్సు గత కొంతకాలంగా గ్రామంలోని బీసీ కాలనీ వద్దే తిప్పుకొని వెల్తున్నారని తెలిపారు. దీంతో గ్రామస్తులకు అసౌకర్యం కలుగుతుందని వాపోయారు. గతంలో లాగా బస్సు సర్వీసును పునఃరుద్దరించాలి అభ్యర్థించారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు

### కార్యక్రమం సింగపూర్లో రుక్మ రెడ్డి ఫంక్షన్ హాల్




నిర్మల్ జిల్లా ప్రతినిధి(వాయిస్ టుడే) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు తేది: 26-08-2024 సోమవారం రోజున బిజెపి సభ్యత్వ నమోదు కొరకై జిల్లాస్థాయి కార్యశాల సిర్గాపూర్ లోని రుక్మారెడ్డి ఫంక్షన్ హాల్ నందు ఉదయం 10:00 గంటలకు బిజెపి జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించబడును.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిర్మల్ శాసనసభ్యులు బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు, మరియు ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ గారు మరియు రాష్ట్రం నుండి విశిష్ట అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి గారు హాజరవుతున్నారు. కావున జిల్లాలోని పార్టీ మండల అధ్యక్షులు , మండల ప్రధాన కార్యదర్శులు, జిల్లా పదాధికారులు మరియు తాజా మాజీ ఎంపీటీసీలు జడ్పీటీసీలు అన్ని గ్రామాల సర్పంచులు గతంలో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ కార్యాశాలకు హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని పిలుపునివ్వడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజు కుమార్ రెడ్డి అయ్యన్నగారు భూమయ్య మెడిసమ్మ రాజు పాల్గొన్నారు.



## పాఠశాలల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

రామకృష్ణాపూర్ జూలై 24 (వాయిస్ టుడే): హిందువులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి ఒకటి అలాంటి కృష్ణాష్టమిని పట్టణంలోని పలు పాఠశాలల్లో ఘనంగా జరుపుకున్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని తవక్కల్ పాఠశాలలో శనివారం ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు విద్యాసంస్థల చైర్మన్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని సెయింట్ జాన్స్ హై స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని చిన్నారులు శ్రీ కృష్ణుడు, గోపికల వేషధారాలతో అందరినీ ఆకట్టుకున్నారు. పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పొన్నాల సుమన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలి

తొర్రూరు, ఆగస్ట్ 24 వాయిస్ టుడే : భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా ఆద్వర్యంలో శనివారం తొర్రూరు లో స్థానిక తహశీల్దార్ కు చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా బీజేపీ గిరిజన మోర్చా మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్ మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ ప్రకారం గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరచడానికి జనాభా దామాషా ప్రకారం పదిశాతం రిజర్వేషన్ అమలు చేస్తానని చెప్పి ఎనిమిది నెలలు గడిచినా ఇంత వరకూ దాని ఊసెత్తకుండా గిరిజనులను చేస్తున్నారు అని, తక్షణమే చేవెళ్ల ట్రైబల్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసీ, గిరిజన గూడేలలో మరియు తండాల్లో రోడ్డు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు.సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఆదివాసీ గూడేలలో మరియు తండాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన గిరిజన యువతకు ఎస్టీ కార్పొరేషన్ మరియు ఐటీడీఏ ల ద్వారా పది లక్షల రూపాయల రుణాన్ని స్వయం ఉపాధి కై మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్ల భరత్,చెన్నోజు విజయ్ కుమార్, నడిగడ్డ ఉపేందర్, శివ ,నడిగడ్డ సందీప్,నూకల నవీన్,శీలం శ్రీనాథ్,భాస్కర్ నాయక్, భూక్యా నాగేష్, ధరావత్ తేజస్,మాదగాని వరుణ్, సతీష్,సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

# నిండు ప్రాణాన్ని బలి తీసుకొని, తప్పును కప్పిపుచ్చుకోవడానికి మాయమాటలు చెబుతున్న మావోయిస్టు పార్టీ నాయకులు

(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 24) అమాయకురాలైన బండి రాధా నీల్సో ను అతికిరాతకంగా చంపి చర్ల మండలం చెన్నాపురం గ్రామ శివారులో మృతదేహాన్ని రోడ్డుపై పడవేసిన మావోయిస్టు పార్టీ నాయకులు వారి తప్పును కప్పిపుచ్చుకోవడానికి మాయమాటలు చెబుతూ పత్రికా ప్రకటనలు చేయడం వారి క్రూరత్వానికి నిదర్శనంగా కనబడుతుంది.ఉన్నత చదువులు చదువుకొని సమాజంలో ఒక విలువైన జీవితాన్ని గడపాలనుకున్న రాధాను బలవంతంగా మావోయిస్టు పార్టీలోకి చేర్చుకొని ఆమె భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసి చివరికి జీవితాన్నే లేకుండా చేసిన మావోయిస్టు పార్టీ నాయకులకు మానవత్వమే లేదనేది ఈ విషయం ద్వారా ప్రతి ఒక్కరికి అర్థమవుతుంది.దళితురాలైన రాధా అనతికాలంలోనే పట్టుదలతో తమ పార్టీలో నాయకత్వం వహించే స్థాయికి చేరిందని పొగుడుతున్నారు కదా ! అలాంటప్పుడు చంపవలసిన అవసరం ఏమి ఉంది ?ఆమెను అతికిరాతకంగా చంపేసి, తప్పును కప్పిపుచ్చుకోవటానికి పోలీసులు భాద్యత వహించాలని ప్రకటన విడుదల చేయడం ఎంతవరకు సమంజసం? తమ సొంత పార్టీ చేతిలోనే హత్యకు గురైన రాధాను శారీరకంగా,మానసికంగా ఇబ్బందులకు గురిచేసి,ఆమెను లైంగికంగా వేధిస్తూ,కులం పేరుతో దూషించి,చిత్రహింసలకు గురి చేశారని ఆమె



సోదరుడు కూడా ఆరోపించారు.ఆమెను చంపకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పటికీ, దారుణంగా చంపి, బాధ్యతలు నెరవేర్చామంటున్నారు.అదీగాక తనే మరణశిక్షను అంగీకరించిందన్నారు.ఆమె అంగీకరిస్తే వీళ్ళు చంపేయడమేనా? చాలా నిర్లక్ష్యంగా,నిస్సిగ్గుగా ప్రకటనను విడుదల చేశారు.తమ స్వార్ధ ప్రయోజనాల కోసం అమాయకులైన యువతీయువకులను పార్టీలోకి చేర్చుకొని వారిచేత చట్టవ్యతిరేక కార్యకలాపాలు చేయిస్తూ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారు.పీడిత ప్రజల పక్షాన పోరాడుతున్నామని చెబుతూనే వారిని బలవంతంగా పార్టీలోకి చేర్చుకొని చిత్రహింసలకు గురి చేస్తున్న మావోయిస్టు పార్టీ ప్రజలలో ఎప్పుడో ఆదరణ కోల్పోయింది.తమ ఉనికిని చాటుకోవడానికి లొంగిపోవడానికి సిద్ధమైన అమాయకుల ప్రాణాలను బలి తీసుకుంటూ ఆకృత్యాలకు పాల్పడుతున్నారు.మావోయిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన రాధా లాంటి దళిత మహిళను పోలీస్ ఇన్ఫార్మర్ అని ముద్రవేయడం అగ్రనాయకుల నీచమైన ఆలోచనలకు నిదర్శనం.తమ కూతురిని బలవంతంగా తీసుకెళ్లి మావోయిస్టు పార్టీలోకి చేర్చుకున్నారని రాధా తల్లి పల్లెపాటి పోచమ్మ 2022 జనవరిలో విశాఖపట్నం జిల్లా,పెద్దబయలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.ఇట్టి విషయంలో తేదీ 03.01.2022న క్రైమ్ నెంబర్.01/2022 ప్రకారం పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది.కేవలం నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు విలాసవంతమైన జీవితాలను గడపడానికే అమాయకులైన ఆదివాసి ప్రజలను బానిసలుగా మార్చుకుని,వారిని అభివృద్ధికి దూరం చేస్తూ భవిష్యత్తును నాశనం చేస్తున్నారు. ప్రజలు, యువత, మహిళలు, మేధావులు, షెడ్యూలు కులాల,షెడ్యూలు తెగల ప్రజా సంఘాలు ఈ అనాగరికమైన హత్యను తీవ్రంగా ఖండిచాల్సిన అవసరం ఉంది.

# మహిళల రక్షణ చట్టాల గురించి అవగాహన సదస్సు

## దేవాలయంలో దళిత జంట పెండ్లిని అడ్డుకున్న పూజారి చక్రపాణిపై జాతీయ ఎస్సీ కమీషన్‌లో డిబిఎఫ్ పిర్యాదు



ఎల్బీనగర్ ఆగస్టు 24 ( వాయిస్ టుడే): యాదవేంద్ర స్వామి దేవాలయం లో దళిత జంట వివాహన్ని అడ్డుకొని కుల వివక్ష పాటించిన నిందితుడు అలయ బాపని పంతులు,ప్రభుత్వ ఉద్యోగి చక్రపాణి పై కఠినంగా శిక్షించాలని జాతీయ ఎస్సీ కమిషన్ లో దళిత బహుజన ఫ్రంట్ పిర్యాదు చెసింది. శనివారం హైదరాబాదు లోని జాతీయ ఎస్సీ కమిషన్ కార్యాలయం లో మూడుమాల్ లో జరిగిన కుల వివక్ష, అంటరానితనం పై పిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్,రాష్ట్ర కార్యదర్శి పులి కల్పనలు మాట్లాడుతూ నారయణపేట జిల్లా కృష్ణ మండలం ముడుమాల్ గ్రామంలో ని యాదవేంద్ర స్వామి అలయంలో గ్రామస్థులందరు పెండ్లి శు భ కార్యాలు జరుపుకొవడం అనవాయితీ గా వస్తుందన్నారు. ఈ నెల 18 నాడు ఒబులెష్ వివాహం వుంది రమ్మని బాపని పంతులను కార్డు ఇచ్చి అహ్వానించగా గుడిలో దళితుల పెండ్లిలకు అనుమతి ఇవ్వవద్దని మంత్రాలయ పిఠాధిపతులు చెప్పారని తప్పుడు సమాచారం ఇచ్చి దళిత జంట పెండ్లిని అడ్డు కున్నారన్నారు. దేవాలయం గెట్ కు తాళం వేసి పెండ్లి గుడి మెట్ల వద్ద చేసుకొమ్మని అంటరానితనం పాటించి అవమానించడన్నారు. తప్పని పరిస్థితులలో అవమాన భారంతో గుడి బయటె పెండ్లి చెసుకున్నారన్నారు. బాధితుల పిర్యాదు మేరకు కృష్ణ పోలీసులు నిందితుడైన చక్రపాణి పై ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చెసినందున తక్షణమే అరెస్టు చేయాలని,ప్రభుత్వ ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్సీ లకు నోటిస్ పంపి తగిన చర్యలు తీసుకుంటామని జాతీయ కమిషన్ అధికారులు హమి ఇచ్చారని శంకర్,కల్పన లు తెలిపారు.



## విస్డం కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్‌లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు

రాయికల్: (వాయిస్ టూడే) రాయికల్ పట్టణంలో శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని విస్డం కిడ్స్ వరల్డ్ ప్లే స్కూల్లో ఘనంగా ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్ని నిర్వహించారు. కృష్ణుడి లీలలు, తన గొప్పతనాన్ని తలుచుకుంటూ విద్యార్థులు పలు పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ .ఎం రాజు రెడ్డి మాట్లాడుతూ కృష్ణుడు మానవాళికి అందించిన గీత ఉపదేశము సరైన జీవన విధానాన్ని నేర్పుతుందని శ్రీకృష్ణుడిని జగద్గురువుగా కొలుస్తారని ఈ సందర్భంగా తల్లి తండ్రి గురువులకు చిహ్నంగా ప్రతి విద్యార్థి మూడు మొక్కలు నాటాలని సూచించారు. విద్యార్థుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణలు ఆకట్టుకున్నాయి. అనంతరం పిల్లల కేరింతల మధ్య ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, పోషకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## కోహెడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా అభిలాష్

వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 24 హుస్నాబాద్ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా కోహెడ పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐ గా బి. అభిలాష్ పదవీ బాధ్యతలు చేపట్టిన తదానంతరం ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ పి. అనురాధ, ఐపీఎస్ ని కలసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అభినందించి శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించాలని, గంజాయి డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. నూతన చట్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల రక్షణకు పెద్దపీట వేయాలని తెలిపారు. నేను సైతం కార్యక్రమం ద్వారా గ్రామాలలో పనిచేయని సీసీ కెమెరాలు గ్రామస్తులు మరియు వ్యాపారస్తులతో కలసి వెంటనే రిపేర్ చేయించాలని సూచించారు. మరియు గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## షాధిముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో షాధిముబారక్,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు. ఆలేరు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల్లో 27 మంది లబ్ధిదారులకు,షాధి ముబారక్ చెక్కులను,96 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.



### గుర్తుతెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు

### మహిళల భద్రతపై షీ టీం కృషి

### సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి హుస్నాబాద్ సిఐ శ్రీనివాస్



వాయిస్ టుడే ప్రతినిధి ఆగస్టు 24 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో ఈరోజు కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మరియుమహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా ఈరోజు కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు విద్యార్థి దశ చాలా కీలకమని మీ దశను మీరే మార్చుకునే అవకాశం మీ చేతుల్లో ఉంటుందని ఇష్టపడి చదివి ఉన్నత స్థానానికి వెళ్లాలని సమయం దొరికినప్పుడల్లా మంచి మంచి మహానుభావుల చరిత్ర ఉండాలని కుటుంబంలో ఒక మహిళ చదువుకుంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని ఈ రోజుల్లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని జన్మనిచ్చిన తల్లిదండ్రులను విద్య నేర్పిన గురువులను గౌరవిస్తూ ఉండాలని తలదించుకొని చదివి తలెత్తుకొని బతకాలని సోషల్ మీడియా వాట్సాప్ ఫేస్బుక్ స్టేటస్ లో మీ కుటుంబానికి సంబంధించిన ఫోటోలు పెట్టి ఇబ్బందులకు గురి కావద్దని అవసరం మేరకు మాత్రమే సోషల్ మీడియాని వాడుకోవాలని ప్రతి విద్యార్థికి చదువు చాలా ముఖ్యమని ఏదైనా జరిగితే మనకెందుకులే నిర్లక్ష్యం నిర్లక్ష్యం చేయకుండా పోలీసులు ఫిర్యాదు చేయాలని తెలిపారు ఉన్నతంగా చదువుకొని పై స్థాయికి వెళ్ళాలి ఒక మనిషికి రూపం ముఖ్యం కాదు గుణం వ్యక్తిత్వం చాలా ముఖ్యమని ఇష్టపడి చదివి మంచి ర్యాంక్ సాధించాలని కుటుంబ సమస్యలను చదువుతూ ముడిపెట్టవద్దని ఉపాధ్యాయులు గురువుల అంటే భయం భక్తి ఉన్నవారు ఉపాధ్యాయులు చెప్పింది శ్రద్ధగా వినడం వల్ల చాలా మేలు జరుగుతుందని ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ తెలిపారు సైబర్ నేరాలు మన తప్పిదం వల్లే జరుగుతున్నాయి గుర్తు తెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు మీరు కానీ మీకు తెలిసిన వారు కానీ మీ బంధువులు కానీ ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ షి టీం దాని యొక్క ప్రాముఖ్యత వారి యొక్క విధులు ఫోక్సో చట్టాలు బాల్య వివాహాలు, వారి యొక్క పరిణామాల గురించి ఈవ్ టీజింగ్ బ్యాటర్స్ తదితర అంశాలు సైబర్ సెక్యూరిటీ మైనర్ డ్రైవింగ్ డయల్ 100 ప్రాముఖ్యత సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుంచి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి సిఐ శ్రీనివాస్ వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటయ్య అధ్యాపకులు హుస్నాబాద్ షీ టీం బృందం సదయ్య మహిళా కానిస్టేబుల్ స్వప్న ప్రశాంతి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## హెూలీఫేత్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: గోపికృష్ణ వేషధారణతో ఉట్టి కొడుతూ చిన్నారులు సందడి చేశారు. కృష్ణాష్టమి సందర్భంగా యాదగిరిగుట్ట లోని హెూలీఫేత్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (శుబోదయ) లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు చిన్నారులు గోపిక కృష్ణ వేషధారణ తో సందడి చేశారు కృష్ణుడి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తామని, విద్యార్థులకు పండుగ వేడుకలు తెలిసేలా ఘనంగా ప్రతి పండుగ నిర్వహిస్తామని అన్నారు. స్కూల్ ప్రిన్సిపల్ సునీత మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా పండుగ వాతావరణం ఉట్టిపడేలా స్కూల్లో పిల్లలచే కృష్ణాష్టమి వేడుకలు జరుపుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్.. పారిజాత, గోదాదేవి, మౌనిక, సుజాత, స్రవంతి, సంధ్య, క్రితిక్, విద్యార్థుల తల్లిదండ్రు తదితరులు పాల్గొన్నారు.



## క్రాంతి విద్యాలయంలో..

భద్రాచలం, ఆగస్టు 24 (వాయిస్ టుడే): భద్రాచలం లోని క్రాంతి విద్యాలయంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని క్రాంతి విద్యా సంస్థల కరస్పాండెంట్ సమత శ్రీనివాస్ ఆధ్వర్యంలో కృష్ణాష్టమీ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా క్రాంతి విద్యాసంస్థల డైరెక్టర్ సోమరౌత్ శ్రీనివాసరావు పాల్గొని కృష్ణాష్టమి వేడుకల ప్రాధాన్యత ను వివరించారు. భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు ఎంతో ఉన్నతమైనవని అన్నారు. నేటితరం తెలుసుకోవలసిన ఎన్నో విషయాలు వాటిల్లో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. మంచి – చెడుల విచక్షణము, ధర్మానికి– అధర్మానికి మధ్య గల భేదాలను తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. జీవన సాఫల్యం అంతరార్థాన్ని గ్రహించడానికి శ్రీకృష్ణుని జీవన విధానం దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. లోకం తీరుతెన్నులు జీవన సత్యాలు వంటి అనేకమైన సాంఘిక జీవనాన్ని గూర్చి శ్రీకృష్ణుని జీవితం స్పష్టంగా తెలియజేస్తుందని అందరు ధర్మసూక్షాలను గ్రహించి ప్రతి ఒక్కరు జీవితాన్ని సార్థకత చేసుకోవచ్చని అన్నారు. శ్రీకృష్ణ భగవానుడు భగవంతుడుగానే కాక రాజనీతి శాస్త్ర కోవిదుడుగా ధర్మసూక్ష ప్రబోధికుడుగాను ఆదర్శవంతమైన మార్గదర్శకుడు గాను గుర్తించాలని అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలలో విద్యార్థులు వివిధ సాంప్రదాయ వేషధారణలో అలరించారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన గోకులం వేడుకలలో శ్రీకృష్ణ గోపికల వేషధారులై విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టు వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. హేమ శిల్ప, అధ్యాపక, అధ్యాపకేతర బృందంతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మెమోరాండం



కోదాడ , ఆగస్టు 24 (వాయిస్ టుడేప్రతినిధి) కోదాడ పట్నంలో పారిశుద్ధ్యం వలన ,విష జ్వరాలు సోకి ,ప్రజలు ఆసుపత్రుల పాలై లక్షల రూపాయల ఖర్చుపెట్టి ప్రాణాలు కాపాడుకుంటున్నారని , కొంతమంది బాధితులు చిన్న వయసులోనే మృత్యు వాత పడుతున్నారని,ఆందోళన చెందుతున్నందున, కాల్ మీ స్థలాలలో మురుగునీరున్నచోట మందులు పిచికారి చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని , బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు మెమోరండం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ నాయకులు జల్లా జనార్ధన్, శోభారాణి, పిచ్చయ్య, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, లతీఫ్ ,సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.



## కొత్తపల్లి నరేష్ ఏజయంతి సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు అందజేత

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 24 2024 (వాయిస్ టుడే) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం రాంనగర్ బస్తీలో గల ప్రభుత్వ పాఠశాలకు అదే బస్తీకి చెందిన కొత్తపల్లి నరేష్ 33వ జయంతి సందర్బంగా అయన జ్ఞాపకార్ధం అతని సోదరుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొత్తపల్లి శ్యామ్ విద్యార్థులకు పుస్తకాలు, అదేవిధంగా పాఠశాలకు అవసరమైన గ్యాస్ బట్టి, ఒక ప్రేషర్ కుక్కర్ ను అందజేశారు. ఈ సందర్బంగా శ్యామ్ మాట్లాడుతూ తన సోదరుడి జ్ఞాపకార్ధం పాఠశాలకు అవసరమైన వస్తువులు వితరణ చేయడం ఆనందంగా ఉందన్నారు. శ్యామ్ కు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థులు ప్రాథమిక హక్కులు తెలుసుకోవాలి

### జ్యూడిషల్ మేజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

భద్రాచలం, ఆగస్టు 24 (వాయిస్ టు డే ). విద్యార్దులు ప్రాథమిక హక్కులు గురించి వివరం గా తెలుసుకోవాలనీ భద్రాచలం జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఎం .వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక గవర్నమెంట్ బాలికల కళాశాల లో విద్యార్థులకు న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధి గా పాల్గొన్న జ్యూడిషల్ మేజిస్ట్రేట్ చై ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ కి పాల్పడటం నేరమని పేర్కొన్నారు. రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులు, విధులు గురించి విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పై కూడా ఆయన విద్యార్దులకు అవగాహన కల్పించారు. ఈ సదస్సులో భద్రాచలం బార్ అసోసియేషన్ న్యాయవాదులు బి. రమేష్, అవులూరు సత్యనారాయణ, పేరాల వెంకటేశ్వర్లు, పామరాజు తిరుమల రావు, కొలిచలం నవీన్ కుమార్, సాధనపల్లి సతీష్, సంధ్య, పట్టణ సిఐ సంజీవరావు పాల్గొన్నారు. అనంతరం హాస్టల్ ని తనిఖీ చేసి విద్యార్థినులకి పోషక ఆహారం అందివ్వాలని, వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు.



# మరో నగరంగా వరంగల్ పట్టణాన్ని తీర్చిదిద్దాలి: మంత్రి పొంగులేటి

## వరంగల్ నగర అభివృద్ధిపై హైదరాబాద్ లో మంత్రి సమీక్ష



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: వరంగల్ పట్టణాన్ని మరో నగరంగా తీర్చిదిద్దడానికి మాస్టర్ ప్లాన్ తక్షణమే సిద్ధం చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ లో డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం లోని తన కార్యాలయంలో కుడా (కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) అధికారులు, పలు శాఖల అధికారులతో వరంగల్ నగర అభివృద్ధి పై సమీక్షంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరం తర్వాత వరంగల్ పట్టణాన్ని అభివృద్ధి పరచడానికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసేందుకు పలు మార్లు సమావేశాలు నిర్వహించడం జరిగి సూచనలు అందించామని తెలిపారు. గతంలో ఉన్న 2041 మాస్టర్ ప్లాన్ ను 2050 నాటి జనాభాను దృష్టిలో ఉంచుకొని పట్టణాన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు ప్రతి పాదించాలని సూచించారు. ఇందుకు అవసరమైన భూముల సేకరణ చేపట్టాలని అన్నారు. ఇప్పటికే కన్సల్టెంట్లు తయారు చేసిన మాస్టర్ ప్లాన్ లను మంత్రి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించి, పలు సూచనలు అందించారు. ఈ సమావేశంలో మున్సిపల్ పరిపాలన ముఖ్య కార్యదర్శి దాన కిషోర్, వరంగల్ నగర కమీషనర్ కుడా వైస్ చైర్మన్ అశ్విని, సిడీఎంఏ గౌతమ్, రోడ్లు భవనాలు శాఖ కార్యదర్శి హరిచందన, కుడా సీపీఓ అజిత్ రెడ్డి, కాన్సల్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

**సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పాగింగ్, యాంటీ లార్వా స్ప్రే చేయాలి**

**డోర్ టూ డోర్ ఫీవర్ సర్వేలో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనాలి**

**గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా సక్రమంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



సూర్యాపేట ఆగస్టు 24 వాయిస్ టుడే (ప్రతినిధి): పారిశుద్ధ్యం పనులు సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ జడ్పీ సి.ఈ.ఓ. అప్పారావు తో కలిసి ఎం.పి.డి. ఓ, ఎం.పి.ఓ. లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాపించకుండ పంచాయతీ కార్యదర్శులు భాద్యత వహించాలని, గ్రామాలలో యాంటీ లార్వా స్ప్రే, పాగ్గింగ్ చేసే విధంగా చూడాలని ఎం. పి. ఓ, ఎం. పి. డి. ఓ. లకు కలెక్టర్ సూచించారు. పాగింగ్ యంత్రాలకు ఏమైనా మరమ్మతులు ఉంటే చేపించి వాటిని వినియోగంలోకి తీసుకునిరావాలని, పెద్ద గ్రామ పంచాయతీలలో లేకపోతే వాటిని కొనుగోలు చేయాలని సూచించారు.డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే లో గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొనాలని, పంచాయతీ కార్యదర్శులు డి ఎస్ ఆర్ సక్రమంగా చేసే విధంగా ఎం పి ఓ లు చూడాలని, డి.ఎం.ఎఫ్..టి ద్వారా అడ్వాన్స్ తీసుకున్న గ్రామ పంచాయతీలు తిరిగి చెల్లించాలని, ఉపాధి హామీ పనులు పూర్తి స్థాయి లో అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాలో, వార్డ్ ల విభజనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశం లో డి.యల్.పి.ఓ.నారాయణ రెడ్డి,ఎం. పి. డి. ఓ. లు, ఎం. పి. ఓ. లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన ధర్మసామాజ్ పార్టీ నాయకులు



షాద్ నగర్ /వాయిస్ టుడే /ఆగస్టు 24: కొందుర్గు మండలంలోని ఉత్తరాశి పల్లి గ్రామంలో బదిలీపై వెళ్లిన పాఠశాల ఉపాధ్యాయులు వీరాచారి, కౌసల్య,లను వీడ్కోలు సమావేశంలో పాల్గొని వారిని సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ కొందుర్గు మండల కన్వీనర్ డప్పు రవీందర్ మాట్లాడుతూ బడి అనే నారు మడిలో విద్య అనే విత్తనం వేసి,అక్షరం అనే నీరు పోసి చెడు అనే కలుపు తీసి,మంచి నీతి అనే ఫలాన్ని సమాజానికి అందించిన వారే ఉపాధ్యాయులు అజ్ఞానం అనే అంధకారాన్ని తొలగించి జ్ఞానం అనే వెలుగును ప్రసాదించే చైతన్య శిల్పి అంతటి ఉన్నతమైన వ్యక్తి కాబట్టే ఆదియుగం నుండి ఆధునిక కాలం వరకు ఆయనే ఋషి సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. పాఠశాల లేని పల్లెటూరు ఉండొచ్చేమో కానీ ఉపాధ్యాయులు లేని ఊరు ఉండకూడదు బ్రతుకు మార్గాన్ని చూపించిన వారే ఉపాధ్యాయులని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్ రెడ్డి, గోపాలరావు,శారద, వాజిద్ అజీమ్,అభిబ్, ఈ జిల్లా నాయకులు పెంటయ్య,గ్రామ యువకులు సాయన్న,వాజీద్, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో తీన్మార్ మల్లన్నకు అవకాశం కల్పించాలి

### బీసీ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్

మిర్యాలగూడ ఆగస్టు 24 (వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో తీన్మార్ మల్లన్నకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ సంఘం కార్యాలయంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయి తప్ప బీసీలకు సముచిత స్థానం కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణ రాష్ట్రంలో నిత్యం బీసీ సమస్యలపై గళం విప్పుతు. బీసీలను అణగారిన కులాలుగా చూస్తున్నటువంటి వాళ్ళని భరతం పడుతూ బీసీ సమస్యలే తన సమస్యలుగా బీసీల అభివృద్ధి తన సంక్షేమంగా భావించే ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు నూతనంగా ఏర్పాటు చేసే మంత్రివర్గ విస్తరణలో చోటు కల్పించి బీసీల గొంతుకకు సముచిత స్థానం ఇచ్చి గౌరవించాలని అయినా అన్నారు ప్రభుత్వంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ కూడా నిత్యం బీసీ సమస్యలపైనే బీసీలు ఎదుర్కొంటున్నటువంటి స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్టసభలలో విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలు ముందుండాలని నిత్యం ప్రశ్నించే గొంతుక ను గౌరవించి బిసి ల తరుపున తీన్మార్ మల్లన్న మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో రాయించు నరసింహ, చిలకల మురళి యాదవ్, ఎర్రవెల్లి గంగాధర్, మహేశ్వరపు నరేష్, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ భవన స్థలాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్‌కి వినతి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 24 2024 (వాయిస్ టుడే) :తెలంగాణ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఐక్యవేదిక స్థానిక బెల్లంపల్లి పురపాలక కమిషనర్ ని కలిసి అంబేద్కర్ భవన నిర్మాణానికి సింగరేణి సంస్థ ద్వారా మూడెకరాల స్థలం మంజూరు చేశారు. ఇట్టి స్థలంలో అంబేద్కర్ భవన నిర్మాణం మధ్యలో ఆగి ఉండటం వలన ఈ స్థలంలో హెూల్ సేల్ కూరగాయల వ్యాపారం ఇసుక, కంకర వ్యాపారులు అడ్డాగా మార్చుకొని కబ్జా చేయడానికి యత్నిస్తున్నారు వారిని అలాగే వదిలివేస్తే అంబేద్కర్ భవన నిర్మాణం కాకుండా అక్రమ దారుల అడ్డాగా ఏర్పడే అవకాశం ఉన్నందున వారిని వెంటనే ఖాళీ చేయించాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక అడహక్ కమిటీ నాయకులు కుంభాల రాజేష్, దుర్గం గోపాల్, రత్నం ఐలయ్య, సబ్బని రాజనర్సు, బందెల మురళి, కొయ్యడ శ్రీనివాస్, పైడిమల్ల చంద్ర శేఖర్, మద్దెల గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశ్రీ పై అవగాహన పెంచండి

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" పిలుపు**

**నియోజకవర్గ వ్యాప్తంగా ఆరు మండలాల్లో 48 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు**

**రూ. 17లక్షల 5వేలు లబ్ధిదారులకు అందజేత**

**ఆరోగ్యశ్రీ సాయంపై కార్యకర్తలు విస్తృత ప్రచారం చేయాలని సూచన**



షాద్ నగర్ /వాయిస్ టుడే /ఆగస్టు 24: షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆరోగ్యశ్రీ పథకం గురించి ప్రచారం చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" పార్టీ శ్రేణులకు పిలుపు ఇచ్చారు. శనివారం షాద్ నగర్ ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఫరూక్ నగర్, నందిగామ, జిల్లేడు, చౌదరిగుడా, కేశంపేట, కొందుర్గు, షాద్ నగర్ పట్టణం ప్రాంతాలకు చెందిన 48 మందికి 17 లక్షల ఐదువేల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. సీఎం రిలీఫ్ ఫండ్ ఇకపై తీసుకోకుండా ఒక లక్ష రూపాయల నుండి దాదాపు 10 లక్షల రూపాయల వరకు వచ్చే ఆరోగ్య శ్రీ వైద్యాన్ని ప్రజలు అందిపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. వైద్య సహాయం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ వస్తుందని అయితే ఇది ప్రజలు తమ వైద్యం కోసం ఖర్చు పెట్టుకున్న దాంట్లో చాలా తక్కువ అని అందుకే ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్య సౌకర్యాన్ని పొందవచ్చు అని సూచించారు. ఈ విషయం చాలామంది ప్రజలకు తెలియక సీఎం రిలీఫ్ ఫండ్ కోసం వస్తున్నారని, అలా కాకుండా ఆరోగ్య శ్రీ పథకం కింద పది లక్షల రూపాయలను వినియోగించుకోవాలని సూచించారు. దీనిపై గ్రామాల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల వైద్య సహాయార్థం కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల రూపాయలను ఆరోగ్యశ్రీ ద్వారా అందిస్తున్న విషయం చాలామందికి తెలియదని ఈ విషయాన్ని యుద్ధ ప్రాతిపదికన గ్రామాల్లో తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి శ్రీకాంత్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు పురుషోత్తం రెడ్డి జితేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, నర్సప్పగూడ కృష్ణ, సింగారం సుదర్శన్ సీతారాం లింగారెడ్డిగూడెం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## చౌక బారు విమర్శలు మానండి!

### బి ఆర్ ఎస్‌కి తాళ్ళపల్లి రమేష్ గౌడ్ హితవు



భద్రాచలం, ఆగస్టు 24 (వాయిస్ టు డే ) గత పది సంవత్సరాల్లో లక్ష రూపాయలు రుణమాఫీ చేయలేని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇపుడు విమర్శలు చెయ్యటం సిగ్గు చేటని సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్ అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం పై విమర్శలు మానుకోవాలని ఆయన బి ఆర్ ఎస్ నాయకులకు హితవు పలికారు. శనివారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయం లో జరిగిన ఒక సమావేశం లో తాళ్లపల్లి రమేష్ గౌడ్ మాట్లాడుతూ అన రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేయడం విడ్డూరంగా ఉందనీ విమర్శించారు. లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన గత బి ర్ స్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అయినా రుణమాఫీ చేయలేక చేతులెత్తేసిన మీరు రైతుల ఆగ్రహానికి గురి అయిన మీరు ఈ రోజు తగుదునమ్మా అని ధర్నాలు చేసినంతమాత్రాన రైతులు నమ్మటానికి సిద్ధంగా లేరు అని గుర్తించాలి. ఇలాంటి కార్యక్రమాలు మీరు చేసినట్లయితే రుణమాఫీ అయిన రైతులు మీ ఇళ్లను ముట్టడించటానికి సిద్ధంగా ఉన్నారు. గత మీ ప్రభుత్వం లో రైతులందరికీ లక్ష రూపాయలు రుణమాఫీ చేసి ఉంటే ఇన్ని వేల కోట్ల రూపాయల బ్యాంకుల్లో రైతులు బకాయిలు ఉండే వారు కాదు కదా.మీరు లక్ష వరకు రుణమాఫీ చేస్తాము అని చెప్పి మీరు రైతులందరికీ బ్యాంకు ల్లో లక్ష రూపాయలు జమ చేశారా ? కానీ ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వములో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క గారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు 2 లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తాము అని చెప్పిన నెల గడవక ముందే 31 వేల కోట్లకు గాను 18 వేల కోట్లు బ్యాంకు లలో జమ చేసినారు.ఇంకా రుణమాఫీ ప్రక్రియ కొనసాగుతుంద. మాట ఇచ్చిన ప్రకారం అర్హత ఉన్న ప్రతి రైతుకు 2 లక్షలు రుణమాఫీ జరుగుతుంది రైతులు ఎవరు అధైర్య పడవద్దు బిఆర్ఎస్ మాయ మాటలకు మోసపోవద్దు

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 1,73,329 మంది రైతులకు రుణమాఫీ జరిగింది 1183 కోట్లు ఈ జిల్లాలో జమ చేయడం జరిగింది.ఇంకా సుమారుగా 10 వేల మంది రైతులు వారికి రుణమాఫీ కాలేదు అని ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది మిగిలిన అర్హులు అయినా రైతుల దగ్గరికీ వ్యవసాయ అధికారులు వెళ్ళి ప్రతి రైతును కలిసి వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన వెంటనే రుణమాఫీ చేయడం జరుగుతుంది. రుణమాఫీ అయినా రైతులకు వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని అన్ని బ్యాంకు లను ప్రభుత్వం ఆదేశించడం జరిగింది.బ్యాంకులలో పని వత్తిడి కారణంగా ఈ ప్రక్రియ ఆలస్యంగా జరుగుతుంది. వ్యవసాయ సిజన్ మొదలు అయింది కనుక బ్యాంక్ వారు వెంటనే రుణాలు మంజూరు చేయాలి అని కోరుతున్నాము. కొంత మంది రైతుల కోసం ప్రాణ త్యాగం చేస్తాము అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు గత ప్రభుత్వంలో రుణమాఫీ కానప్పుడు %దీ=ూ% నాయకులు ఏందుకు మాట్లాడలేదో తెలపాలి. భద్రాచలం నియోజకవర్గ రైతుల సమస్యలు ఉంటే స్థానిక ఎం ల్ ఏ తెల్లం వెంకట్రావు వద్దకు వస్తే వ్యవసాయ అధికారులు తో మాట్లాడి సత్వరం న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.



## శ్రీసీతారామస్వామిదేవాలయంలో జీవధ్వజప్రతిష్ఠ, చండీయాగం

వేములపల్లి ఆగస్టు 24 (వాయిస్ టుడే) వేములపల్లి మండలం బుగ్గ బాయిగూడెం గ్రామంలోని శ్రీ సీతారామస్వామిదేవాలయంలో శనివారం జీవధ్వజప్రతిష్ఠ, చండీయాగమహెూత్సవ వేడుకను అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఈవేడుకల్లో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ లతో కలిసి ప్రత్యేకపూజలునిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పుట్టల కృపయ్య , జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ పుట్టల శ్రీనివాస్, వైయస్ఆర్, కృష్ణమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రారెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరుపాల్గొన్నారు.



## నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలి

**వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం**

**చిన్నారుల్లో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు హమీద్ షేక్ నిర్వర్తిస్తున్న కృషి అభినందనీయం : డాక్టర్ ప్రశాంత్**

మిర్యాలగూడ ఆగస్టు 24 ( వాయిస్ టుడే) : విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగా ఎదగాలని డాక్టర్ ప్రశాంత్ పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రదానం కార్యక్రమాన్ని శనివారం మిర్యాలగూడ పట్టణంలో డాక్టర్స్ కాలనీలోని డాక్టర్ ప్రశాంత్ దంత వైద్యశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి డాక్టర్ శిరీష తో కలిసి విజేతలకు జ్ఞాపికలను, పతకాలను ప్రదానం చేసిన అనంతరం డాక్టర్ ప్రశాంత్ మాట్లాడారు. విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే పఠనాభిరుచులను మెరుగు పర్చుకోవాలని కోరారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో పాల్గొనడం ద్వారా విషయ పరిజ్ఞానం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు 20 ఏండ్ల నుంచి హమీద్ షేక్ నిర్వర్తిస్తున్న కృషి అభినందనీయం, స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రిన్సిపాల్ కేకే జయరాజన్, నేతాజీ హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, శంకర్, కాతోజు సైదులు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రవేశపెడుతున్న నూతన ఆర్ఓఆర్ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు అందజేయాలి

## కలెక్టర్ జితేష్ వి. పాటిల్



(భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే ఆగస్టు 24) శనివారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, పాత్రికేయులు, నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి నూతన రెవెన్యూ చట్టం రూపొందించాలని ప్రభుత్వం సంకల్పించిందని, దీనిలో భాగంగానే నూతన రెవెన్యూ చట్టం 20 24 ముసాయిదా బిల్లు రూపొందించిందని కలెక్టర్ చెప్పారు . నూతన చట్టం రూపకల్పనలో రైతులను, ప్రజలను మేధావులను భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వర్క్ షాప్ లో నిర్వహించాలని ఆదేశించిందని కలెక్టర్ తెలిపారు. బిల్లు అంశాలు,రైతుల భూ రికార్డులు పకడ్బందీగా ఉండాలని ఉద్దేశంతో ముసాయిదా బిల్లుపై మేధావులు విద్యావేత్తలు, రెవెన్యూ అధికారులు, రిటైర్డ్ అధికారులు, భద్రాద్రి కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యులు, రైతులు, రైతు సంఘం నాయకులు, తమ సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. రైతులు మాట్లాడుతూ చట్ట మార్పు చేసేటప్పుడు భూ సర్వే నిర్వహించాలని, భూమిపై ఉన్న రైతులు మాత్రమే నమోదు చేయాలని తెలిపారు. గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ ఉండాలని, పాత చట్టాలను మార్చి, కొత్త చట్టాలలో ప్రతి సంవత్సరం పహానీలలో నమోదు ఉండాలని, శిస్తు వసూలు మళ్లీ పెట్టాలని, కాస్త కాలం ఉండాలని,ఆర్వోఆర్ ను సవరించాలని, పొజిషన్ కాలం ఉండాలని కబ్జా ఉన్న రైతులకే పట్టా ఇవ్వాలని, ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించి కొత్త చట్టం గురించి తెలపాలని, గ్రామాల వారిగా ఉన్న సర్వే నెంబర్లలో భూమి ఎక్కువగా ఉంటుందని సరిచేయాలని, భూమి అమ్మిన వారి పేర్లను తొలగించాలని, ధరణి పోర్టల్ వల్ల రైతులకు చాలా నష్టం జరిగిందని దాన్ని తీసేయాలని, ఈ చట్టం ద్వారా గతంలో జరిగిన తప్పులు మళ్ళీ జరగకూడదని, భూములను మ్యాపింగ్ చేయాలని, రైతుబంధు తీసుకుంటున్న రైతుల భూములను పరిశీలించాలన్నారు.ఆధార్ నమోదు తో పాటు మరేదైనా కార్డు కంపల్సరిగా తీసుకోవాలని, కొత్త చట్టంలో అప్పిల్ ఉండాలని, పొజిషన్ కాలం కూడా ఉండాలని, ప్రభుత్వం చట్టంపై రైతుల అభిప్రాయాలు తీసుకొని చట్టం చేయడం చాలా సంతోషంగా ఉందని, సాదా బైనామా చేసే అధికారం డివిజన్ అధికారులకు ఇవ్వాలని, గిఫ్ట్ రిజిస్ట్రేషన్ లో సర్టిఫికెట్స్ అన్ని అప్లోడ్ చేయాలని, జమాబందీ జరగాలని, ఏ రైతు అప్పిలైన జిల్లా లెవల్లో అయిపోవాలని, గ్రామాల వారీగా రికార్డులు చేపట్టాలని, భూ సమస్యల అప్పిలేటదారిటీ జిల్లా స్థాయిలో ఉండేలా చూడాలని, ప్రతి గ్రామంలో రెవెన్యూ ఉద్యోగి నియమించాలని వారు కోరారు. ఇంకా ఈ సమావేశానికి రానివారు, నూతన రెవెన్యూ చట్టం ముసాయిదా బిల్లుపై సలహాలు సూచనలు ఏమైనా ఉంటే ఆర్ ఓ ఆర్2024– ఆర్ ఇ విఏతెలంగాణ జిమెయిల్ డాట్ కాం వెబ్ సైట్ లో అప్లోడ్ చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధు, దామోదర్ బార్ అసోసియేషన్ సభ్యులు సోమేష్, తాసీల్దార్లు, న్యాయవాదులు, రెవెన్యూ సిబ్బంది, అరిటైర్డ్ అధికారులు, రైతు సంఘం నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యువత చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు ఏసిపి రవికుమార్




మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 24 2024 (వాయిస్ టుడే) : యువత, విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తు నాశనం చేసుకోవద్దని బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ అన్నారు. స్థానిక సెంటిమేరి హైస్కూల్ లో గంజాయి, మాదకద్రవ్యాల వాడకం వాటి వల్ల కలిగే నష్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎసిపి మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం అన్నారు. గంజాయి మహమ్మారి నిర్మూలనలో అందరూ తమ వంతుగా కృషి చేయాలని కోరారు.



## కన్నేపల్లిలో 33KV నూతన విద్యుత్ బ్రేకర్ ప్రారంభించిన జిల్లా అధికారి

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి ఆగస్టు 24 2024 (వాయిస్ టుడే) : కన్నెపల్లి మండల కేంద్రంలో రూ. 8లక్షల 50వేల ఖర్చుతో 33KV నూతన బ్రేకర్ ను మంచిర్యాల జిల్లా విద్యుత్ శాఖ సూపర్డెంట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎన్ శ్రవణ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించడం కోసం విద్యుత్ అంతరాయం తగ్గించుట కొరకు నూతన బ్రేకరును ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమయం వృథా చేయకుండా లక్ష్యం వైపు వెళ్లాలి: సిపి

### చెడువ్యసనాలకు అలవాటు పడవద్దు..




వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: విద్యార్థులు సమయం వృథా చేయకుండా లక్ష్యసాధన వైపు వెళ్లాలని వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. శనివారం కాజీపేటలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ (నిట్) కళాశాలలో యూజీ మొదటి సంవత్సరం చదువుతున్న వివిధ బ్రాంచ్ కు చెందిన విద్యార్థి, విద్యార్థులకు నిర్వహించిన ఓరియంటేషన్ ప్రోగ్రాం కార్యక్రమానికి సిపి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పట్టుదలతో చదివి అందరికీ ఆదర్శంగా నిలవాలని కోరారు. కొన్ని రాష్ట్రాలలో యూనివర్సిటీలు సిటీకి నాలుగు కిలోమీటర్ ల ఉంటాయని కానీ వరంగల్ లో చదివే విద్యార్థులకు సిటీ అన్నివైపులా దగ్గరలో ఉంటుందని తెలిపారు. చెడువ్యసనాలకు అలవాటు కాకుండా మంచి మార్గంలో వెళ్లాలని సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఈ కార్యక్రమంలో కాజీపేట ఏసీపీ తిరుమల్, కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి ,ఎస్సై లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ

మందమర్రి ఆగస్టు 24 (వాయిస్ టుడే) ఊరు మందమర్రి లో మా ఊరు సేవా సంఘం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి ఇబ్రహీం సంఘ అధ్యక్షులు పెద్ది రాజన్న ఆధ్వర్యంలో 10 మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల మా ఊరు సేవా సంఘం తరపున పేదలను గుర్తించి సంఘం ఆధ్వర్యంలో సేవ చేయడం జరుగుతుందని అన్నారు . ఎవరైనా సరే దాతలు సంఘం ఆధ్వర్యంలో వస్తు రూపంలో పేదవారికి డొనేట్ చేయవచ్చని వారు తెలుపడం జరిగింది.



## రుణమాఫీపై ఏదీ చిత్తశుద్ధి..?: చల్లా

### ఆత్మకూరులో రైతుల పోరు

### రైతులతో కలిసి ధర్నాలో బైఠాయించిన మాజీ ఎమ్మెల్యే



వాయిస్ టుడే, వరంగల్ జిల్లా: రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని, రాష్ట్రంలో సగం మందికి కూడా రుణమాఫీ చేయకపోవడం సర్కారు చిత్తశుద్ధిని చెప్పకనే చెబుతున్నదని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి గారు అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు శనివారం హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు, సంగెం మండలాలలో రైతు ధర్నా కార్యక్రమంలో ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారాలు చేసి ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రుణమాఫీపై ప్రభుత్వంలోని మంత్రులు ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఈ పద్ధతి మార్చుకోవాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు ప్రచారాలతో రైతులను ఆగం చేసి మళ్లి మోసం చేయవద్దని సూచించారు. రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో అయ్యేవరకు రైతుల పక్షాన బిఆర్ఎస్ రణం కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక పరకాల ఎమ్మెల్యే రైతులమీద మీకు ప్రేమ ఉంటే సొసైటీలు, బ్యాంకులలో పర్యటించి ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారో, ఇంకా ఎంతమందికి చేయాలో లెక్కలు తీయాలని డిమాండ్ చేశారు. ఆత్మకూరు సొసైటీలో అక్రమాలు జరుగుతున్నాయి.. అక్రమాలకు పాల్పడ్డ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దామెర, ఆత్మకూరు మండలాల రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'కిట్స్'కు పూర్వ విద్యార్థుల విరాళం రూ.2.27 కోట్లు



భీమారం: హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాల 1980–84 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆ కళాశాలకు శనివారం రూ. 2.27 కోట్ల విరాళం ఇచ్చారు. వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ ఎండీ అనుగు దయానందరెడ్డి – రేణుక దంపతులు పూర్వ విద్యార్థుల భవనం, ఇంక్యుబేషన్ సెంటర్ కోసం రూ. 2 కోట్లను కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మన్ కెప్టెన్ లక్ష్మీకాంతరావుకు అందజేశారు. ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ సురేశ్రెడ్డి రూ. 25 లక్షలు, జలిగమ భీమ్రావ్ రూ. 2.50 లక్షలను ఇచ్చారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అశోక్రెడ్డి పాల్గొన్నారు.

## జ్వరంతో ఐదేళ్ల చిన్నారి మృతి



వైరా: జ్వరంతో ఐదేళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన వైరా శాంతినగర్లో శనివారం చోటుచేసుకుంది. అక్బర్, నూర్జహాన్ దంపతుల రెండో కుమార్తె అఫ్సా సిద్దిక్(5) రెండ్రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. స్థానిక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఖమ్మంలోని మరో ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ఫిట్స్ రావటంతో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.

### విద్యుదాఘాతంతో యువకుడు..

పెనుబల్లి: లంకపల్లిలో కొర్రా సంజయ్గాంధీ అలియాస్ ఏసు(33) అనే యువకుడు విద్యుదాఘాతంతో మృతి చెందాడు. ఏసు ఇంటి పక్కన ఉంటున్న కొర్రా సురేశ్ అతనికి వరుసకు సోదరుడు. తన కూతురి అన్నప్రాశన వేడుకకు సురేశ్ శనివారం ఏర్పాట్లు చేసుకున్నారు. అతని ఇంట్లో సంప్లోని నీరు ఎక్కించే మోటారు పనిచేయకపోవడంతో దాన్ని మరమ్మతులు చేసేందుకు ఏసు వచ్చాడు. మోటారు పట్టుకునే సరికి విద్యుదాఘాతం సంభవించి అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యులు సత్తుపల్లి ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు ధ్రువీకరించారు. శవ పరీక్ష నిమిత్తం మృతదేహాన్ని పెనుబల్లి వైద్యశాలకు తరలించారు. ఏసు సత్తుపల్లి మండలం రేజర్ల సహకార సంఘంలో కంప్యూటర్ ఆపరేటర్గా పని చేస్తున్నాడు. అప్పటివరకు అందరితో కలిసి ఆనందంగా ఉన్న వ్యక్తి నిమిషాల వ్యవధిలోనే విగతజీవిగా మారడంతో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. మృతునికి భార్య ఉంది.

### రోడ్డు ప్రమాదంలో..

టేకులపల్లి: రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్సై సురేశ్ తెలిపిన ప్రకారం.. తొమ్మిదోమైలు తండాకు చెందిన తేజావత్ దంజ్యా(68) శుక్రవారం రాత్రి తండాలోని ప్రధాన కూడలికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నారు. సాయన్నపేటకు చెందిన తోలెం సుధాకర్ తన ద్విచక్రవాహనంపై టేకులపల్లి నుంచి సాయన్నపేట వెళ్తున్నారు. తొమ్మిదోమైలుతండా వద్ద ఎదురుగా వస్తున్న దంజ్యాను బైక్తో వేగంగా వచ్చి ఢీకొట్టాడు. ఈ ఘటనలో దంజ్యా రెండు కాళ్లు విరగడంతోపాటు తీవ్ర రక్తస్రావమైంది. ఇల్లెందు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు అమర్సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రూ.కోటి ఉపకార వేతనంతో సీటు



ఖానాపురం హవేలి: విదేశాల్లో చదువంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న వ్యవహారమని చాలామంది అనుకుంటారు. అమెరికాలో అయితే మరింత వ్యయమవుతుందని అంచనా వేస్తారు. ప్రతిభ, ఆసక్తి ఉన్నా అక్కడ చదువుకోవాలంటే ఖర్చుకు వెనుకాడతారు. అయితే అక్కడి యూనివర్సిటీలో నిర్వహించే పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిస్తే నిర్వాహకులే స్కాలర్షిప్లు ఇచ్చి ఉచితంగా చదువు చెబుతారు. అటువంటి అవకాశాన్ని అందిపుచ్చుకున్నారు ఖమ్మం జిల్లాకేంద్రంలోని నెహ్రూనగర్కు చెందిన కొక్కిరేణి సాకేత్ సాగర్. ఏకంగా నాలుగు అమెరికా విశ్వవిద్యాలయాలకు ఎంపికైన ఆయువకుడు అట్లాంటలోని జార్జియా యూనివర్సిటీలో 100 శాతం స్కాలర్షిప్ సాధించి.. తనకు ఇష్టమైన కంప్యూటర్ సైన్స్లో బీటెక్ చదివేందుకు ఈనెల 19న వెళ్లారు.

### చిన్నప్పటి నుంచి ఆసక్తి..

సాకేత్ సాగర్కు చిన్నప్పటి నుంచి అమెరికాలో చదవాలనే కోరిక బలంగా ఉండేది. తొమ్మిదోతరగతి చదువుతున్నప్పుడే అమెరికాలోని విశ్వవిద్యాలయాలపై అవగాహన పెంచుకున్నారు. తల్లిదండ్రులకు ఆర్థిక భారం కాకుండా స్కాలర్షిప్ పొందాలంటే ఎలాంటి ప్రక్రియ ఉంటుంది.. యూనివర్సిటీలు అంతర్జాతీయ విద్యార్థుల్లో ఎటువంటి అర్హతలు చూస్తాయనే అంశాలను సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్నారు. ప్రధానంగా ఆంగ్లంపై పట్టు సాధించారు. చదువులో మంచి మార్కులతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని ధ్రువపత్రాలు పొందారు. ఇంటర్ చదువుతుండగానే అమెరికా విశ్వవిద్యాలయాలకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. రెండో ఏడాదిలో ఉండగా ఖమ్మం నగరంలోని ఓ కన్సల్టెన్సీలో చేరి.. అమెరికా వీసా పొందేందుకు అవసరమైన ఆంగ్ల పరిజ్ఞాన పరీక్షలు పాసయ్యారు.

అమెరికాలోని ప్రధానమైన విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలకు అర్హత పరీక్షలు రాసి ప్రతిభ చాటారు. సిన్సినాటి యూనివర్సిటీ, డ్రెక్సెల్ యూనివర్సిటీ, న్యూయార్క్లో పేస్ యూనివర్సిటీ, అట్లాంటాలోని జార్జియా యూనివర్సిటీలో సీటు పొందారు. వీటిలో పేస్ యూనివర్సిటీ, జార్జియా యూనివర్సిటీ నిర్వాహకులు వందశాతం స్కాలర్షిప్ మంజూరు చేశారు. జార్జియా యూనివర్సిటీని సాకేత్ సాగర్ ఎంచుకున్నారు. సుమారు రూ.కోటికిపైగా స్కాలర్షిప్ ఇస్తున్నారు. కేవలం అక్కడ ఉండటానికి, ఇతర ఖర్చులు మాత్రమే సాగర్ భరించాల్సి ఉంటుంది.